# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - 29 - మార్చి - 2025 : పేజీలు 12


## రాష్ట్రానికి రూ.259 కోట్లు అదనపు నిధులివ్వండి

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని కోరిన కోరిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్



మిగతా 2లో

## భయం గుప్పెట్లో విద్యాబోధన

**నంబులపూలకుంట మార్చి 28 మనంన్యూస్ :** మండల పరిధి వంకమద్ది ప్రాథమిక పాఠశాల ఇద్దరు ఉపాధ్యాయులు 21 మంది విద్యార్థులు ఉన్నారు గత పదిసంవత్సరాలనుండి స్కూలుపైభాగం నుండి పెచ్చులు రాలుతున్నాయి. స్కూల్ బిల్డింగు పూర్తిగా దెబ్బతిన్నది

మిగతా 2లో



## అనంతలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలి

➢ ఢిల్లీలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కోరిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం మార్చి 28 మనం బ్యూరో :** అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో త్వరిత గతిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ ను కోరారు. శుక్రవారం న్యూ ఢిల్లీ లో ఆయన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో సమగ్ర భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని అయనకు

మిగతా 2లో

# సన్మార్గానికి మారుపేరు రంజాన్ మాసం



- ✦ ఘనంగా రంజాన్ ఇఫ్తార్ విందు
- ✦ ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌వి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు



**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 28 మనం న్యూస్:** అనంతపురం నగరంలోని సాయినగర్ 8వ క్రాస్‌లో ఉన్న అంబేద్కర్ భవన్ లో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో రంజాన్ ఇఫ్తార్ విందు – 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సన్మార్గానికి మారుపేరని, జిల్లాలోని ముస్లిం సోదరసోదరీమణులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మాసంలో ఎంతో భక్తిశ్రద్ధలతో, చిత్తశుద్ధితో ముస్లిం సోదరసోదరీమణులు ఉపవాసాలు చేస్తారని, తద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా పొందుతారన్నారు. ఉపవాస దీక్ష చేస్తూ కుటుంబ సభ్యులు, అన్నదమ్ములు, అందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తారన్నారు. దానధర్మాలకు ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమ కోసం కృషి చేస్తోందన్నారు. ముస్లిం సోదరులు ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు



తెలియజేశారు. తమ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ముస్లిం సోదరుల సంక్షేమానికి, వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. అంతకుముందు ముస్లిం సోదరులు ఇఫ్తార్‌ఉపవాసదీక్ష విరమించి నమాజ్ ప్రార్థనలు చేశారు. ముస్లిం సోదరులతోపాటు జిల్లా కలెక్టర్ నమాజులో పాల్గొన్నారు. అనంతరంముస్లిం సోదరులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే,జాయింట్‌కలెక్టర్‌స్వయంగావడ్డించారు. తదనంతరం వారు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఆర్డీఓకేశవనాయుడు,డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ హరికుమార్, క్రిస్టియన్ కార్పొరేషన్ అధికారి మధుసూదన్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రహీం అహ్మద్, జిజిహెచ్ అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారాం, డివిఎంసి మెంబర్‌ఎంఎండిఇమామ్,ముస్లిం మత పెద్దలు మౌలానా హరుణ్‌రషీద్,మౌలానా హరుణ్ అష్రఫీ, మౌలానా ముల్లా మహమ్మద్‌జైద్,హాఫీజ్‌గులాంరసూల్,రిటైర్డ్ ఎస్పీ షేక్షా వలి,ఇతరముస్లింమతపెద్దలు,ముస్లింలు, పాల్గొన్నారు.

## కార్మిక, శ్రామికుల వెన్నంటి ఉంటుంది వైసీపీ

- ❍ ట్రేడ్ యూనియన్‌ను బలోపేతం చేయండి
- ❍ వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచన
- ❍ అనంతలో ఘనంగా వైసీపీ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 28 మనంన్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ట్రేడ్ యూనియన్‌ను బలోపేతం చేసి శ్రామికుల పక్షాన పోరాటం చేయాలని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద వైసీపీ ట్రేడ్ యూనియన్

మిగతా 2లో



## నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

- అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వాట్సాప్ గవర్నెన్స్ వాడకంపై విస్తృతంగా గోడపత్రికలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలి
- ప్రతి పౌరుడి ఫోనులో 9552300009 నెంబరు సేవ్ చేయించండి
- పియం సూర్య ఘర్ పథకంపై ప్రతి అసెంబ్లి నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యం
- భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

**పుట్టపర్తి, మార్చి 28 మనం న్యూస్ :** పియం సూర్య ఘర్ పథకంపై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు హాలుఛాంబర్ నందు అయ డివిజనల అభివృద్ధిపై సంబంధిత ఆర్డీవోలతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2లో



# బ్లాక్ స్పాట్ల వద్ద ప్రత్యేక నిఘా ఉంచండి

➲ బ్లాక్ స్పాట్లలో రెండు వారాల్లోగా సీసీ కెమెరాలు ఏర్పాటు పూర్తి చేయాలి ➲ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 28 మనంన్యూస్ :** జిల్లాలో 37 బ్లాక్ స్పాట్లను గుర్తించగా, ఆయా బ్లాక్ స్పాట్లలో రెండు వారాల్లోగా సీసీ కెమెరాలు ఏర్పాటు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని, ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, ఎన్‌సిఓఆర్ డి ) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని బ్లాక్ స్పాట్లలో పోలీస్ శాఖ కోరుకున్న విధంగా ప్రమాదాలు జరగకుండా

మిగతా 2లో

# భయం గుప్పెట్లో విద్యాబోధన

విద్య బోధన సమయంలో పెచ్చులు ఎక్కువ రాలుతూ ఉంటే భయం గుప్పెట్లో ఉపాధ్యాయుని బోధన విద్యార్థుల అభ్యసన జరుగుతుంది ఎక్కువగా పెచ్చులు రాలుతున్న సమయంలో ఉపాధ్యాయులు విద్యార్థులు బయటికి రావాల్సిందే ఈ విషయం మీద ప్రతి సర్వ సమావేశంలో అధికారులకు నాయకులకు తెలియజేయడం జరిగింది కానీ ఇంతవరకు పరిష్కారం మార్గం చూపడం లేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాయకులు స్పందించి పాఠశాలకు మరమ్మతులు చేయించి ప్రమాదాలు జరగకుండా పరిష్కార మార్గం చూపాలని గ్రామ ప్రజలు విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు.



# అనంతలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలి

వివరించారు. అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ 2.0 పరిధిలో 100 శాతం పారిశుధ్య నిర్వహణ లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, అనంతపురంలో మురుగు నీటి సమస్యలు ఇంకా తీవ్రంగా ఉన్నాయని ఎంపీ పేర్కొన్నారు. నగరంలో సరైన భూగర్భ మురుగు నీటి వ్యవస్థ లేకపోవడం వల్ల ఇళ్ల నుండి వెలువడే మురుగు నీరు నేరుగా ఓపెన్ డ్రైన్స్‌లోకి వెళ్తోందన్నారు. ఇవి 30 శాతం మరువ వంకలోకి, 70 శాతం నడిమివంకలోకి వెళ్తున్నాయన్నారు. దీనితో కాలువలు తీవ్ర కాలుష్యానికి గురవుతున్నాయన్నారు. ఈ కాలుష్యం తడకలేరు నది, సింగనమల చెరువును ప్రభావితం చేసి, తాగునీటి వనరులనే కాక వ్యవసాయాన్ని సైతం దెబ్బతీస్తున్నాయన్నారు. అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలు, డ్రైనేజీ మార్గాలను సంకుచితం చేయడం వల్ల నగరంలో నీటి నిల్వలు పెరిగి, వర్షాకాలంలో భీకర పరిస్థితులు నెలకొంటున్నాయన్నారు. ముఖ్యంగా భూగర్భ మురుగు నీటి వ్యవస్థ లేకపోవడం వల్ల నీటి సంబంధిత వ్యాధులు, దోమల సమస్య, భూగర్భ జల కాలుష్యం పెరిగి ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతోందన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం, అనంతపురం నగరానికి భూగర్భ మురుగు వ్యవస్థతో పాటు సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను మంజూరు చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. ఈ ప్రతిపాదనకు మద్దతుగా అమృత్ 2.0 లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్ట్‌ను త్వరితగతిన ఆమోదించి అమలు చేయాలన్నారు. తద్వారా నగరంలోని పారిశుధ్య, పర్యావరణ పరిస్థితులు మెరుగుపడి, ఆరోగ్యకరమైన జీవన ప్రమాణాలు ఏర్పడగలవని ఎంపీ అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రానికి రూ.259 కోట్లు అదనపు నిధులివ్వండి

**అనంతపురం.మార్చి 28 మనం న్యూస్ ప్రతినిధి:**
ఆంధ్రప్రదేశ్ కు రు. 259 కోట్లు అదనపు నిధులు ఇవ్వాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను కోరారు. శుక్రవారం ఆయన న్యూఢిల్లీలో ఆమెను కలిశారు. ముఖ్యంగా జాతీయ ఆరోగ్య మిషన్, ఇతర పథకాల కింద రాష్ట్రానికి అదనంగా రూ.259 కోట్లు కేటాయించాలని కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్నందున కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద పునఃకేటాయింపులు జరిపే తరుణంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ప్రతిపాదనను కేంద్రం ముందుంచారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రూ.800 కోట్ల మేరకు పునః కేటాయింపుల కింద అదనపు నిధుల్ని కోరింది. వీటిలో ఎన్.హెచ్.ఎం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.109 కోట్లు విడుదల చేయాలని కేంద్ర వైద్య, ఆర్థిక శాఖా మంత్రుల్ని సత్యకుమార్ యాదవ్ కోరారు. పర్ఫార్మెన్స్ ఇన్సెంటివ్ కింద రాష్ట్రానికి మరో రూ.150 కోట్లు విడుదల చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర టూరిజం, న్యాయ, అణుశక్తి శాఖా మంత్రులతో కూడా సమావేశమైన మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్రానికి చెందిన పలు విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, క్యాన్సర్ చికిత్సల విషయంలో అదనపు కేంద్ర సాయాన్ని ఆయన కోరారు.

# నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి



జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ సారథి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ అభివృద్ధిపై, పరిశ్రమల స్థాపనకు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన పై, ఇంటి గృహ నిర్మాణాలపై, జాతీయ రోడ్డు వ విస్తరణకు భూమి అప్పగించుట, ఇరిగేషన్, పర్యాటక రంగం అభివృద్ధి చేయడానికి తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించి ఉన్నదని తెలిపారు. అందుకు ఆర్డీవోలుబాధ్యతగా పని చేయాలని హెచ్చరించారు, ప్రతి నియోజకవర్గంలో 30 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉండే విధంగా నివేదికలు సిద్ధం చేయాలని ఆ భూములకి రోడ్డు కనెక్టివిటీ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు, ఎస్సీ, ఎస్టి, కమిషన్ నుంచి మరియు లోకేదాలత్, కేసులు పెండింగ్ లేకుండా చూడాలని ఆర్డీవోలు ఆదేశించారు. పౌరులెవ్వరూ కూడా ప్రభుత్వ సేవల కోసం ప్రభుత్వ కార్యాల యాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కేవలం తమ స్మార్ట్ ఫోనులో ఉన్న వాట్సాప్ ద్వారానే సులభంగా పొందే అవకాశం కల్పించా లనే రాష్ట్రప్రభుత్వంమనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్‌నుఅమల్లోకి తెచ్చింద˜న్నారు. దీని ద్వారా ప్రస్తుతం ప్రభుత్వం 210 సేవలుకల్పిస్తున్నారని తెలిపారు దీనిపై విస్తృతంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గోడపత్రికలు ఆవిష్కరించాలని ఆదేశించారు. పియం సూర్య ఘర్ పథకంపై ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యం పనిచేయా లని అందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆర్డిఓ లను హెచ్చరించారు. రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్దీకరణకు సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతోమంది నిరు పేదలకు లబ్ది చేకూరనుంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా సులభంగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం దక్కింది. ఈ పథకానికి సంబంధించి మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునే విధా నాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యు శాఖ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు జిఓ నెంబర్ 30ని అనుసరించి భూమి క్రమబద్ధీకరణ పథకం (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం) 2025 పేరిట భూముల క్రమబద్ధీకరణ చేపడతామని, ఈ సంవత్సరం డిసెంబరు 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామన్నారు. దీనిపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని హెచ్చరించారు. ఆయా డివిజన్లో నీటి సమస్య తలెత్తుకోకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముందస్తుగా ఆర్డీవోలు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, నీటి సమస్యలు ఎక్కడ ఉత్పన్నమవుతాయో వాటి నివారించడానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పుట్టపర్తి సువర్ణ, పెనుగొండ ఆనంద్, ధర్మవరం మహేష్, కదిరి శర్మ, మడకశిర నియోజకవర్గ అధికారి సూర్యనారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ సుధాకర్ రెడ్డి, సిపిఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బ్లాక్ స్పాట్ల వద్ద ప్రత్యేక నిఘా ఉంచండి

సీసీ కెమెరాలు ఏర్పాటు జాగ్రత్తగా అమర్చాలన్నారు. ఆయా చోట్ల సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతినెల రోడ్డు భద్రతలో భాగంగా జరిమానాల వసూలు, విత్‌అవుట్ హెల్మెట్, ఓవర్ స్పీడ్ వెళ్తున్న వారిని ఎంతమందిని పట్టుకున్నారు, తదితర అంశాలపై ప్రొఫార్మాలో ప్రతినెల వివరాలను అప్డేట్ చేయాలన్నారు. నగరంలో 164 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. వేసవి నేపథ్యంలో నగరంలోని సిగ్నల్స్ ప్రాంతాలలో గ్రీన్ షేడ్స్ ఏర్పాటు చేయాలని, రోడ్లపై మార్కింగ్, రీ పెయింటింగ్ చేయాలన్నారు. రోడ్డు భద్రత కింద ఆటోలు, వాహనాలు ఓవర్ లోడింగ్ తో వెళ్లకుండా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలని, 1972 టోల్ ఫ్రీ నెంబర్ పోస్టర్ ను కలెక్టరేట్లోని ఎలక్ట్రానిక్ డిస్ ప్లే బోర్డులో ప్రదర్శించాలన్నారు. నగరపాలక సంస్థ, అన్ని మున్సిపాలిటీలలో కూడా డిస్ ప్లే బోర్డులలో ఈ పోస్టర్ ను ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలన్నారు. వివిధ రకాల నేరాలకు సంబంధించిన వివరాలను నిర్ణీత ప్రొఫార్మాలో తయారుచేసి ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ నగరంలో కొత్తగా ఆరు ట్రాఫిక్ సిగ్నల్స్ లను గుర్తించామని, అక్కడ సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు ట్రాఫిక్ సిబ్బందిని నియమించాలన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవసరమైన అవగాహన కల్పించడం చేయాలని, 1972 టోల్ ఫ్రీ నెంబర్ ను పాఠశాలల్లో కూడా ప్రదర్శించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు భాగస్వామమై మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. నగరంలోని జిజిహెచ్‌లో మానసిక వైద్య నిపుణులను నియమించాలన్నారు. ఈ సందర్భంగా ఐఎస్ఐ మార్కు కలిగిన హెల్మెట్ ను ఉపయో గిస్తున్న ధన్వి మోటార్స్‌లోపనిచేసే అరుణ్ కుమార్ కు సర్టిఫికెట్, మెమెంటోలను జిల్లా కలెక్టర్, ఎస్పీ అందజేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీవోలు కేశవ నాయుడు, వసంత బాబు, ఎస్బిఆర్ఎస్ శ్రీనివాస్, ఆర్.అండ్ బి ఎస్ఈ రాజగోపాల్, డిటిసి వీర్రాజు, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్‌డా.వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ బాలరాజు, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా వ్యవసాయ అధికారిఉమా మహేశ్వరమ్మ,డీఎస్పీలుశ్రీనివాసులు, వెంకటేశ్వర రావు,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఎన్హెచ్ఏఐ పిడి తరుణ్ కుమార్, ఐరాడ్ జిల్లా మేనేజర్ నాయక్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,ఆయాశాఖలఅధికారులు పాల్గొన్నారు.

# కార్మిక, శ్రామికుల వెన్నంటి ఉంటుంది వైసీపీ

జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి ఆధ్వర్యంలో ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. ఆ తర్వాత కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ అనే మన పార్టీలోని 'ఎస్' అనే అక్షరం శ్రామికులను సూచిస్తుందన్నారు. ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ ఆవిర్భావం తర్వాత ట్రేడ్ యూనియన్ ఎన్నో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. ట్రేడ్ యూనియన్ తొలి అధ్యక్షుడుగా పని చేసి ఆదినారాయణరెడ్డి భౌతికంగా ఇప్పుడు లేకపోవడం బాధాకర మంటూ ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత అధ్యక్షుడుగా కొర్రపాడు హుసేన్‌పీరా పని చేశారని, కొత్తగా నియమితులైన ఓబిరెడ్డి కూడా మరింత ఉత్సాహంగా పని చేసి కార్మికులకు అండగా ఉండాలన్నారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉండగా కార్మికుల కోసం అనేక పోరాటాలు చేసిందని, ఆ తర్వాత వైఎస్ జగన్ సీఎం అయ్యాక కార్మిక లోకానికి అండగా నిలిచామన్నారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలోనే ఆశ వర్కర్లకు రూ.3 వేల నుంచి రూ.10 వేలు చేశామని, ఒకే సారి వేతనాన్ని 300 శాతం పెంచిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని తెలిపారు. అదేవిధంగా డ్వాక్రా సంఘాల్లో పని చేసే యానిమేటర్లు, బుక్ కీపర్లకురూ.10 వేలు గౌరవ వేతనం అందిం చింది కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేశామన్నారు. జగన్ సీఎం అయ్యాకే పారిశుధ్య కార్మికుల వేతనాన్ని రూ.18 వేలు చేసినట్లు చెప్పారు. ఔట్ సోర్సింగ్ కార్మికుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన పథకాలు కార్మిక నేస్తాలుగా నిలిచాయని తెలిపారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్మికుల సంక్షేమం కోసం ఆలోచిస్తుందని చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఏ వర్గానికీమంచిచేయడంలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే ట్రేడ్ యూనియన్‌ను మరింతగా బలోపేతం చేయాలని సూచించారు.

# పది పరీక్ష వాయిదా తిరిగి ఏప్రిల్ 1 సోషల్ స్టడీస్ పరీక్ష : ఎంఇఓ శ్రీనివాస్ భాస్కర్



**మడకశిర, మార్చి 28, మనంన్యూస్:** ఈనెల 31న సోమవారం జరగనున్న పదవ తరగతి వాయిదా పడినట్లు ఎంఇఓ ఎం. శ్రీనివాస్ భాస్కర్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ పదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా ఇదే నెల 31న జరిగే సోషల్ స్టడీస్ ఆఖరి పరీక్ష వాయిదా పడిందన్నారు. తిరిగి ఏప్రిల్ 1మంగళవారం యథావిధిగా సోషల్ స్టడీస్ పబ్లిక్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఎంఇఓ వివరించారు. కావున పది విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి ఏప్రిల్ 1న మంగళవారం యథావిధిగా సోషల్ స్టడీస్ పరీక్షకు హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు

# ప్రకాష్ రెడ్డి నీ పద్దతి, నీ మాట తీరు రెండూ మార్చుకో



- లేకుంటే కలుగులో దాక్కున్నా వదిలి పెట్టం
- మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత వార్నింగ్
- మీ సభ్యులపై నమ్మకం ఉంటే రామేశ్వరం వరకు ఎందుకు వెళ్లావ్
- అంత ధైర్యం ఉంటే.. నీ సోదరుల్ని రామగిరికి పంపి ఉండొచ్చు కదా
- ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చు పెడుతున్నావ్.. జాగ్రత్త

**అనంతపురం, మార్చి 28 మనంన్యూస్ :** రామగిరి ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యవహరించిన తీరు మీద రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ పద్దతి.. నీ మాట తీరు రెండూ మార్చుకోకపోతే ఎక్కడ దాక్కున్నా వదిలే ప్రసక్తే లేదని ఆమె హెచ్చరించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఆమె టీడీపీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఎంపీపీ ఎన్నిక సమయంలో ఏ పార్టీ సభ్యులైనా వారి ఇష్టపూర్వకంగా వ్యవహరించే హక్కు ఉంటుందన్నారు. వారి సభ్యులు 8మంది ఉన్నా.. ప్రకాష్ రెడ్డి ఎందుకు హంగామా చేశారో సమాధానం చెప్పాలన్నారు. విప్ జారీ పేరుతో కొందరు బీసీ నాయకులను అక్కడికి పంపి.. ఉద్దేశ్యపూర్వకంగా కవ్వింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. తన వాహనంలో మారుణాయుధాలతో మనుషుల్ని పంపించారన్నారు. ఆ రోజు టీడీపీ నాయకులు చాలా సంయమనంతో.. పోలీసులు అప్రమత్తతో వ్యవహరించారన్నారు. టీడీపీ నాయకుల వాహనాల్ని ధ్వంసం చేసి..పైగా తామే బీసీ నాయకులపై దాడి చేసినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ పై ప్రతిసారి విమర్శలు చేస్తూ... పోలీసుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీస్తున్నారని ధ్వజమెత్తారు. బీసీ నాయకులపై దాడులు అనే బదులు.. రామగిరికి మీ సోదరులిద్దరినీ పంపి ఉండొచ్చు కదా అని ప్రశ్నించారు. అధికారం అనుభవించేందుకు, దోచుకునేందుకు మీ అన్నలు ఉండాలి.. గొడవలకు బీసీ నాయకుల్ని బలి చేస్తారా అంటూ నిలదీశారు. మాకు బలం ఉందని చెప్పుకునే ప్రకాష్ రెడ్డి ఎందుకు క్యాంపుల పేరుతో డ్రామాలు ఆడావో చెప్పాలన్నారు. పైగా ఈ రెవెన్యూ డివిజన్ కు సంబంధం లేని పెనుకొండకు వెళ్లి అక్కడ మీ జిల్లా అధ్యక్షురాలితో కలిసి నాటకాలు ఆడటం ఏంటని ప్రశ్నించారు. పైగా పోలీసుల మీదకు ఒక రౌడీలా వెళ్తూ బూతులు తిడతావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఎంపీటీసీ సభ్యులపై మీకు నమ్మకం లేక వారిని రామేశ్వరం వరకు తీసుకెళ్లి ఇబ్బందులు పెట్టారన్నారు. పేరూరు-2 ఎంపీటీసీ కూతురుకి ఆరోగ్యం బాగా లేకపోతే.. చూసేందుకు వెళ్లకుండా కట్టడి చేశారన్నారు. చివరకు ఆమె వారి చెరనుంచి తప్పించుకుని వస్తే మేము కిడ్నాప్ చేసినట్టు పుకార్లు పుట్టించారన్నారు. ఐదేళ్ల పాటు ఎమ్మెల్యేగా పని చేసిన నీకు ఇలా వ్యవహరించేందుకు సిగ్గుగా లేదా అంటూ సునీత మండపడ్డారు. నువ్వు ఇంకా అధికారంలో ఉన్నావన్న భ్రమలతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడు తున్నా.. మేము మౌనంగా ఉండటానికి ప్రధానంగా మా ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆయన ఎలాంటి హింసాత్మక సంఘటనలు వద్దని.. ప్రశాంతంగా అభివృద్ధి వైపు వెళ్లాలని చెబుతున్నారు కాబట్టే.. నువ్వు ఇలా చేయగలుగుతున్నావ్ అన్నారు. ఇక నుంచైనా పద్ధతి, మాట తీరు మార్చుకోకపోతే.. మేమేంటో కూడా చూపించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు.

# నిమ్మకాయ పరమాణంలో ఉన్న కణతికి శాస్త్ర చికిత్స నిర్వహించిన ఫోర్టిస్ ఆస్పత్రి నిపుణులు

**అనంతపురం, మార్చి 28 మనంన్యూస్ :** అనంతపురం నుంచి వచ్చిన 54 ఏళ్ల వ్యక్తికి బెంగళూరు బన్నేరుఘట్ట రోడ్డు ఫోర్టిస్ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. నిమ్మకాయ పరిమాణంలో ఉన్న కణితిని తొలగించేందుకు సంక్లిష్టమైన శస్త్రచికిత్సను నిపుణులు చేశారు. వైద్య పరీక్షల్లో అతనికి పాట్స్ పఫ్ఫీ ట్యూమర్ ఉన్నట్లు నిర్ధారణ కాగా,ఇది ఫ్రంటల్ సైనస్ ఇన్ఫెక్షన్‌తో కూడిన అరుదైన, తప్పనిసరిగా శస్త్ర చికిత్స నిర్వహించవలసిన పరిస్థితి. బెంగళూరు బన్నేరుఘట్ట రోడ్డులోని ఫోర్టిస్ ఆసుపత్రిలోని కోక్లియర్ ఇంప్లాంట్,స్కల్ బేస్ సర్జన్, సీనియర్ కన్సల్టెంట్ %-% ఇఎన్‌టి వైద్యుడు డాక్టర్ సుషీన్ దత్,బన్నేరుఘట్ట రోడ్డు ఫోర్టిస్ ఆసుపత్రిలో ఓటోరినోలారిన్జాలజీ కన్సల్టెంట్ డాక్టర్ అభిషేక్ ఎస్ నేతృత్వంలోని వైద్య నిపుణులు ఆయనకు సంక్లిష్టమైన శస్త్రచికిత్సను చేశారు. ఐదు రోజులు ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో విశ్రాంతి అనంతరం ఆయన డిశ్చార్జ్ అయ్యారు. అనంతపురానికి చెందిన షామ్ (అసలు పేరు కాదు) అనే రోగి నుదిటిపై వేగంగా పెరుగుతున్న,చాలా బాధాకరమైన వాపును ఎదుర్కొన్నారు. అది కేవలం మూడున్నర వారాలలోనే నిమ్మకాయ పరిమాణంలోకి విస్తరించింది. మొదట్లో, అతని కనుబొమ్మల మధ్య క్రమంగా వాపు రావడాన్ని అతను గమనించారు. అది త్వరలోనే తీవ్రమైన నొప్పిని,బాధను కల్పించింది.వాపు నానాటికీ పెరిగిపోతుండడంపై ఆయన ఆందోళన చెందారు.



తన స్వస్థలంలోని వైద్యం చేయించుకునేందుకు ప్రయత్నించారు. స్థానిక వైద్యుల కన్సల్టేషన్,వైద్య పరీక్షల అనంతరం, అధునాతన చికిత్స కోసం ఆయనను బెంగళూరులోని ఫోర్టిస్ ఆసుపత్రికి పంపించారు.ఫోర్టిస్ ఆసుపత్రికి చేరుకున్న తర్వాత,ఇన్ఫెక్షన్ మెదడుకు వ్యాపించిందో లేదో నిర్ధారించేందుకు మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్ (ఎంఆర్ఐ)తో సహా సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. నుదిటిలో ఉన్న సైనస్,ఫ్రంటల్ సైనస్ వెనుక గోడకు వ్యతిరేకంగా వాపు ఉబ్బి ఉన్నట్లు వైద్య పరీక్షల ఫలితాల్లో తేటతెల్లమైంది. ఇన్ఫెక్షన్ ఇంకా మెదడుకు చేరుకోలేదని,సైనస్ ఫ్రంటల్ లోబ్‌కు దగ్గరగా ఉండటంతో ఇది గణనీయమైన ప్రమాదాన్ని కలిగిస్తుందని వైద్యులు గుర్తించారు. కేసు తీవ్రతను అర్థం చేసుకుని,డాక్టర్ సుషీన్ కచ్చితమైన చికిత్సను,సమస్యను ప్రభావవంతంగా పరిష్కరించేందుకు శస్త్రచికిత్సా విధానాన్ని సిఫార్సు చేశారు. ఈ కేసు వివరాలను బెంగళూరులోని బన్నేరుఘట్ట రోడ్డు ఫోర్టిస్ హాస్పిటల్‌లోని సీనియర్ కన్సల్టెంట్ %-%ఇఎన్‌టి, కోక్లియర్ ఇంప్లాంట్, స్కల్ బేస్ సర్జన్ డాక్టర్ సుషీన్ దత్ వివరిస్తూ, మేము మిశ్రమ విధానాన్ని (ఓపెన్ - ఎండోస్కోపిక్) ఎంచుకున్నాము. నుదిటి పైన కచ్చితమైన కోతతో మెరుగైన యాక్సెస్‌ను పొందేందుకు,ఇన్‌ఫెక్షన్ కణజాలాన్ని పూర్తిగా తొలగించవలసిన ఉంటుందని మేము నిర్ధారించుకున్నాము. మెదడు నుంచి సైనస్‌ను వేరు చేసే కణజాలం పలుచని పొరను ఇన్ఫెక్షన్ చీల్చకుండా చూసుకోవాలి. మెదడును కాపాడుతూనే ఇన్ఫెక్షన్‌ను క్లియర్ చేసేందుకు మేము చాలా జాగ్రత్తగా పనిచేశామని వివరించారు. బెంగళూరులోని ఫోర్టిస్ హాస్పిటల్స్ బిజినెస్ హెడ్ అక్షయ్ ఓలేటి మాట్లాడుతూ, ఫోర్టిస్ ఆసుపత్రిలో, వినూత్న చికిత్సలు, వ్యక్తిగతీకరించిన రోగి సేవల ద్వారా అత్యున్నత ప్రమాణాల సంరక్షణను అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము. ఈ కేసు విజయవంతమైన ఫలితం,అధునాతన సాంకేతికత,నిపుణుల క్లినికల్ జోక్యంతో సంక్లిష్ట వైద్య పరిస్థితులను పరిష్కరించడంలో మా అంకితభావాన్ని హైలైట్ చేస్తుంది.మా రోగులు వారి కోలుకునే ప్రయాణంలో మద్దతు ఇవ్వడం,ఆరోగ్య సంరక్షణ శ్రేష్ఠతలో స్థాయిని పెంచడం కొనసాగించడం మాకు గర్వకారణం అని తెలిపారు.

# బహిరంగ వేలంపాట ద్వారా రూ 10-55లక్షలు ఆదాయం

- పలుమార్లు వాయిదా పడ్డాకూడా ఎట్టకేలకు బహిరంగ వేలంపాట సక్సెస్ - కమిషనర్ రంగస్వామి

**మడకశిర, మార్చి 28,మనంన్యూస్:** స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వారపు సంత, దినసరి మార్కెట్, బస్ స్టాండ్ ల బహిరంగ వేలం పాట ద్వారా మొత్తం రూ 10-55లక్షలు అదయం వచ్చినట్లు కమిషనర్ వై రంగ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025,26ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి నగర పంచాయతికి సంబంధించిన వారపు సంత, దినసరి మార్కెట్, బస్ స్టాండ్ ల బహిరంగ వేలంపాట పలు మార్లు వాయిదా పడినప్పటికి ఎట్టకేలకు రెండురోజులుగా బహిరంగ వేలంపాట నిర్వహించగా మొదటి రోజు 27న గురువారం దినసరి కూరగాయల మార్కెట్ రూ 5-50లక్షలు ఎచ్. ఉగ్ర నరసింహులు, దక్కించుకొగా,బస్ స్టాండ్ పార్కింగ్ రూ 3-50 లక్షలు శ్రీమతి త్రివేణి దక్కించుకుంది. అదేవిదంగా రెండవ రోజు 28న శుక్రవారం జరిగిన బహిరంగ వేలం పాటలో వారపు సంత రూ 3-55 లక్షలు నాగమణి దక్కించు కోవడం జరిగిందని కమిషనర్ వివరించారు. బహిరంగ వేలం పాట ఎట్టకేలకు సక్సెస్ కావడంతో మొత్తం రూ 10-55 లక్షలు నగర పంచాయతికి ఆదాయం రావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఏఇమురళిధర్, కార్యాలయం మేనేజర్‌నజీర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జై భీమ్ సేన ర్యాలీని జయప్రదం చేయండి

- మందల రమేష్



**అనంతపురం, మార్చి 28 మనంన్యూస్ :** భారతదేశంలో కుల విపక్షతతో అణగారిన వర్గాల ప్రజలను అణచివేయబడుతున్న తరుణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కుల వివక్షతను నిర్మూలించుటకై, అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛ సమానత్వంతో జీవించాలనే ఆకాంక్షతో నిస్వార్థంగా రాజ్యాంగాన్ని రచించారని, అంతటి గొప్ప మేధావి అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఈనెల 14వ తేదీన 135వ జయంతిని ఘనంగా పురస్కరించుకొని కళ్యాణదుర్గం టీ సర్కిల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జై భీమ్ సేన ర్యాలీ నిర్వహించనున్నట్లు జై భీమ్ సేన తెలియజేసింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం కళ్యాణదుర్గం తహసిల్దార్ భాస్కర్ బాబు చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో చాపిరి నాగరాజు, మహాలింగ, బొమ్మన్న, బెరిలా రవి, కళ్యాణ్, చెన్నమల్ల, జగదీష్, మారెప్ప, శివరాజ్, తిమ్మరాజు, తిప్పయ్య, గురుమూర్తి, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనంత విద్యార్థుల ప్రతిభ అ'ద్వితీయం'

- రాష్ట్రస్థాయి బహుమతులు గెలుచుకున్న వైనం



**అనంతపురం, మార్చి 28, మనంన్యూస్:** జనవిజ్ఞాన వేదిక నిర్వహించిన ఆన్ లైన్ ప్రయోగ పరీక్షల్లో అనంతపురం జిల్లాకు చెందిన విద్యార్థులు తమ అద్వితీయమైన ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. 'యురేకా సైన్స్ ఎక్స్‌పో-2025' పేరిట జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆన్ లైన్లో నిర్వహించారు. ఈ వినూత్న ప్రయోగాల పోటీలలో అనంతపురం జిల్లాకు చెందిన లక్ష్మీ సినర్జీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ప్రశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతులకు ఎంపికైనట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మీనారాయణ నగర అధ్యక్షులు ఎం.రామిరెడ్డి తెలిపారు. "సైన్స్ అండ్ టెక్నాలజి, పర్యావరణం-సుస్థిర అభివృద్ధి, మూడు నమ్మకాలు-శాస్త్రీయ దృక్పథం" వంటి అంశాలపై తక్కువ ఖర్చుతో లేదా ఖర్చు లేకుండా 8,9,10 తరగతి విద్యార్థుల నుండి రాష్ట్రస్థాయిలో వినూత్న ప్రయోగాలను ఆన్ లైన్లో ఆహ్వానించింది. అందులో భాగంగా "పర్యావరణం సుస్థిర అభివృద్ధి" అంశంపై ప్రయోగం చేసిన లక్ష్మీ సినర్జీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు జి లహరి, టి యశస్విని, డి ప్రహర్ష, "మూడు నమ్మకాలు-శాస్త్రీయ దృక్పథం"అంశంపై ప్రశాంతి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు వై అమృత వర్షిని, జె మౌనిక, ఎస్ గౌస్ పీర్‌లురాష్ట్రస్థాయిలోద్వితీయబహుమతులనుగెలుచుకున్నారనివారు వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా 386 వీడియో ప్రయోగాలు రాగా వాటిలో అత్యుత్తమైన వాటిని ఎంపిక చేయగా అందులో మన జిల్లాకు రెండు ద్వితీయ స్థాయి బహుమతులువచ్చాయన్నారు.పర్యావరణాన్నిఎలారక్షించుకోవాలి, మూఢనమ్మకాలకు సంబంధించి విద్యార్థులు చేసిన ప్రయోగాలు ఎంతో ఆకట్టుకున్నాయని, త్వరలోవిద్యార్థులకుసర్టిఫికెట్స్,బహుమతులు అందజేస్తామని వారు తెలిపారు.




# గోరంట్ల కూరగాయల మార్కెట్ వేలం పాట... ఏప్రిల్ 3వ తేదికి వాయిదా

**గోరంట్ల మార్చి 28 మనంన్యూస్ :** గోరంట్ల పట్టణంలోని వారపు కూరగాయల సంత వేలం పాటను ఏప్రిల్ 3 మూడవ తేదీకి వాయిదా వేసినట్లు గోరంట్ల మేజర్ పంచాయతీ ఈవో సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. వారపు కూరగాయల మార్కెట్ తో పాటు పంచాయతీ రూములు, స్టాండ్ ఫీజు వేలం పాట సైతం వాయిదా పడినట్లు ఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు.

## యథావిధిగా రిజిస్ట్రేషన్లు కొనసాగింపు

– మడకశిర సబ్ రిజిస్టర్ నరసింహామూర్తి



**మడకశిర, మార్చి 28,మనంన్యూస్:** ఈ నెల 30 ఆదివారం, 31 సోమవారాలు రెండు రోజులు సెలవు ఉన్న కూడా యథావిధిగా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని మడకశిర సబ్ రిజిస్టర్ నరసింహమూర్తి తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ ఆదేశాల మేరకు ఆ రెండు రోజులు ప్రభుత్వ సెలవు ఉన్నప్పటికి రిజిస్ట్రేషన్లు యథావిధిగా కొనసాగుతాయాన్నారు. ఉదయం 11గంటల నుంచి, సాయంత్రం 5–30 గంటలవరకు దస్తావేజుల రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. కావున మడకశిర నియోజక వర్గంలోని ప్రజలు ఈ సదావకాశంను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సబ్ రిజిస్టర్ నరసింహామూర్తి తెలిపారు.

## మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా బిఎస్ గురుమూర్తి



**మడకశిర, మార్చి 29,మనంన్యూస్:** మడకశిర మార్కెట్ యార్డు చైర్మన్‌గా రొళ్ల మండలం సీనియర్ టిడిపి నాయకుడు బిఎస్ గురుమూర్తి ఎంపికపట్ల టిడిపి శ్రేణులు తమ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం, రొళ్ళ మండలం ఎచ్ టి హళ్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపి లోనే కొనసాగుతూ రొళ్ల సింగల్ విండో అధ్యక్షులుగా,రొళ్ల ఆస్పత్రి కమిటీ చైర్మన్‌గా తన సేవలను కొనసాగిస్తూ మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు హర్షం తమ వ్యక్తం చేసారు.అదేవిదంగా స్వామికి మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎంపికకు కృషి చేసిన ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లకు మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి కృతజ్ఞతలు తెలియజేసారు.

## నేడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**హిందూపురంటౌన్ మార్చి 29 మనంన్యూస్** : శాసన సభ్యులు పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించుకోవాలని స్థానిక తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే వారి కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రతి వార్డులోని నాయకులు కార్యకర్తలు వారి వారి వార్డులలో శనివారం ఉదయం 8:30 గంటల నుండి 9:30 గంటల వరకు జెండా ఆవిష్కరణ చేయాలన్నారు.ఆ తరువాత ఉ.9:30 గంటలకు నుండి 10:00 గంటలకు స్థానిక నాలుగు సింహాల ఎన్టీఆర్ సర్కిల్ నందు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా జెండా ఆవిష్కరణ జరుగునని తెలిపారు.అనంతరం తారకరామ సర్కిల్ నందు నందమూరి తారక రాముని విగ్రహానికి పూలమాల సమర్పించే కార్యక్రమం నిర్వహించబడునని పేర్కొన్నారు.ప్రతి తెలుగుదేశం పార్టీ సైనికులు కుటుంబ సభ్యులు తప్పక హాజరు కావాలన్నారు.

## ఆలూరు సాంబశివరెడ్డికి హార్దిక్ శుభాకాంక్షలు తెలిపిన సింగనమల నియోజకవర్గం నాయకులు

**అనంతపురం క్రైమ్ మార్చి 28 మనంన్యూస్** : అనంతపురం జిల్లా కేంద్రం ఆలూరు సాంబశివరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఎన్నారై కోఆర్డినేటర్ గా నియమితులైన ఆలూరు సాంబశివరెడ్డి ని మరియు పార్టీ క్రమశిక్షణ కమిటీ మెంబర్ గా నియమితులైన విశ్వేశ్వర్ రెడ్డి ని ఈ రోజు వారి నివాసానికి వెళ్లి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయిన శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా అధికార ప్రతినిధి నారాయణ , గోవింద నాయక్, సాకే ఆనంద్ మరియు ఎస్టీ నాయకులు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ జగన్ నమ్మకాన్ని నిలబెడుతూ,ఈ విధంగా మరిన్ని ఉన్నత పదవులు స్వీకరించాలని వీరిని కొనియాడారు.



# ప్రజా సమస్యలపై డిపిఓ ఆకస్మిక తనిఖీ





**సోమందేపల్లిటౌన్ మార్చి 28 మనంన్యూస్ :** మండల పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై జిల్లా పంచాయతీరాజ్ అధికారి సమత మండల కేంద్రంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. సందర్భంగా పలు కాలనీలలో పర్యటించారు. ఎక్కడికి అక్కడ పేరుకుపోయిన సమస్యలను పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకొస్తూ పరిష్కార మార్గాలను సూచించారు. అనంతరం పంచాయతీ కార్యాలయాలలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదరుశ్యలతో సమావేశం అయ్యారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ముఖ్యంగా సానిటేషన్, తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, చెత్తాచెదారం మొదలగు వాటిపై అధికారుల పనితీరును ప్రశ్నించారు. వేసవి నీ దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో సమస్యలు తలెత్తుకుండా పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు.విధుల్లో అలసత్వం వహిస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. అటువంటి వారిపైశాఖాపరమైనచర్యలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఎం నాయకులు పెద్దన్న ఆధ్వర్యంలో బాలాజీ నగర్ లో నెలకొన్న మురుగు కాలువ సమస్యలుతీర్చాలనిడిపిఓకువినతిపత్రంఅందించారు.సమస్యను పరిష్కరిస్తామనిఆమెహామీఇచ్చారు. ఈఓఆర్‌డితోపాటు సోమందేపల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, పలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి విజిలెన్స్ కమిటీలు,వినియోగదారుల రక్షణ కమిటీలు త్వరితగతిన ఏర్పాటు చేయండి

మంత్రి నాదెండ్ల మనోహర్‌నీ కోరినరాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్

**పుట్టపర్తి మార్చి 28 మనంన్యూస్ :** వినియోగదారులకు సరైన సేవలు అందాలంటే రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీలు వినియోగదారుల రక్షణ మండల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి శుక్రవారం అమరావతిలోని మంత్రివర్యులు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి పలు సమస్యలపై ఒక నివేదిక ఇవ్వడం జరిగిందని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రిలతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త జిల్లాలలో వినియోగదారుల సేవ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అంతేకాక రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ జిల్లా విజిలెన్స్ కమిటీ , జిల్లా వినియోగదారుల రక్షణ మండల , ధరల నియంత్రణ కమిటీల సమావేశాలను క్రమం తప్పకుండా జరిగే లాగా చూడాలని మంత్రిసి కోరడం జరిగిందని తెలియజేశారు. అనంతరం కల్తీ ఆహారం తీసుకోవాల్సి చర్లపై అసెంబ్లీలో సైతం ప్రస్తావించడాన్ని శుభ పరిణామంగా మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలపడం జరిగిందని తెలియజేశారు.అందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ తెలియజేశారు.



# బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

**కణేకల్ మార్చి 28 మనంన్యూస్ :** క్రికెట్ మ్యాచులు జరుగుతున్న నేపథ్యంలో ఎవరైనా బెట్టింగులకు పాల్పడితే అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, కనేకల్ ఎస్సై నాగమధు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు రూరల్ సిఐ, ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఎవరైనా ఐపిఎ ల్ క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువత బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.



యువత అలాంటి వాటికి దూరంగా ఉండాలి. ముఖ్యంగా అలాంటి వారిపై నిఘా పెడుతున్నామన్నారు.వినోదం కొరకు ఆడే ఆటను వినోదంగానే చూడాలన్నారు.బెట్టింగ్ మాయలో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దాన్నారు. కావున యువత పై వారి తల్లిదండ్రులు స్టేషన్ లలో పిర్యాదు చేస్తే వారిపై కేసు నమోదు చేస్తాం. తల్లిదండ్రులు మీ పిల్లలు ఎవరైనా బెట్టింగ్ లకు పాల్పడితే పోలీసులకు సమాచారం ఇచ్చి మీ పిల్లల భవిష్యత్ నాశనం కాకుండా చూసుకోవాలని కోరారు.బెట్టింగ్‌లు నిర్వహిస్తున్న వారి సమాచారం పోలీస్ లకు ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.కావున ప్రజలు 100 లేదా 112 ఈ నెంబర్లకు కాల్ చేయా లన్నారు.మండల ప్రజలుకణేకల్‌పోలీస్‌స్టేషన్‌కుఫోన్ కాల్ చేసి సమాచారంఅందించవలసిందిగాసిఐ,ఎస్సై కోరారు.

# రేషన్ కార్డుల ఈ కేవైసీ గడువును పెంచాలి

- ఈకేవైసీ నమోదులో విద్యార్థులు పరీక్షల వల్ల దూరం
- వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్
- వసతి గృహాలు,సాంఘిక సంక్షేమ హాస్టల్లో ఉన్న విద్యార్థుల కోసం ఈ కేవైసీ నమోదుని వారి వద్దకి చేరువ చేయండి
- ఈ-కేవైసీ చేయకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలకు విద్యార్థులను దూరం అయ్యే అవకాశం

**అనంతపురం మార్చి 28,మనం న్యూస్:** అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో రేషన్ కార్డులకి సంబంధించి ఈ కేవైసీ గడువును పెంచాలని రాష్ట్రంలో అనేకమంది విద్యార్థులు తమ స్వస్థలాల్లో కాకుండా మెరుగైన విద్య కోసం వివిధ ప్రాంతాలలో,వసతి గృహాలలో మెరుగైన విద్యని అభ్యసిస్తున్నారని వరుస పరీక్షలు మరియు విద్యా సంవత్సరం ముగియడంతో పాటు ఐదు సంవత్సరాలు దాటిన పిల్లల ఆధార అప్డేట్ విషయమైతేనేమి ఇలా అనేక కారణాలవల్ల విద్యార్థులు ఈ కేవైసీ నమోదులో పాల్గొనలేకపోయారని గడువు ఇంకా రెండు రోజులు ఉండడంతో వారు ఈ కేవైసీలో పాల్గొనే అవకాశాన్ని కోల్పోతున్నారని తద్వారా రేషన్ కార్డు ఈ కేవైసీ లేని కారణంగా భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు ముఖ్యంగా ఫీజు రియంబర్స్మెంట్,తల్లికి వందనం,స్కాలర్షిప్లు లాంటి వాటికి దూరమవుతారని విద్యార్థులు నష్టపోయి విద్యఅవలంబించడానికిదూరమవుతారని ఈకేవైసీ నమోదులో విద్యార్థులు సరిగా పాల్గొన లేదని వసతి గృహాలలో ఉంటున్నటువంటి విద్యార్థులకు సచివాలయ సిబ్బందిని గాని రేషన్ డీలర్లతో గాని ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి వారి వసతి గృహాలకు ఈకేవైసీ చేయించుకునే విధంగా విద్యార్థుల పక్షపాతిగా మీరు సూచనలు చేయాలని



వైఎస్ఆర్ విద్యార్థి విభాగం తరపున కలెక్టర్‌కి విన్నవించారు కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు కైలాష్, వెంకట్,నిశాంత్ రెడ్డి,వంశీనాయుడు, నారాయణరెడ్డి,సాకే మురళి, మహేష్‌రెడ్డి,సూర్య,శేఖర్,ధర్మ పాల్గొన్నారు

# మేయర్ వసీంని ఇస్లాం మతం నుంచి బహిష్కరించాలి




- ఇఫ్తార్ విందుకు వెళ్లవద్దని చెప్పడానికి నువ్వు ఎవరు
- గత ఐదేళ్లలో వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అవుతుంటే ఏం చేశారు
- ఎన్.ఆర్.సి, సిఏఏ, హిజాబ్ రద్దు వంటి వాటికి మీరెందుకు మద్దతు ఇచ్చారు
- మేయర్ వసీంకి జిల్లా టిడిపి మైనార్టీ నాయకుల కౌంటర్
- మైనార్టీలంతా తెలుగుదేశం పార్టీ పక్షాన ఉంటారన్న నాయకులు

**అనంతపురం సిటీ ప్రతినిధి, మార్చి 28 మనం న్యూస్ :** ఇఫ్తార్ విందుకు వెళ్లవద్దంటూ ఇస్లాం మతానికి వ్యతిరేకంగా మాట్లాడిన మేయర్ వసీంని.. మతం నుంచి వెలివేయాలని అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు అన్నారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సైఫుద్దీన్, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనారిటీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెఎం బాషా, మైనార్టీ నాయకుడు ఖలందర్ మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్ మాట్లాడుతూ మనదేశంలో సర్వ మతాలు ఒక్కేటనని, హిందువులు కూడా ఇఫ్తార్ విందులకు వస్తూ స్నేహభావంతో ఉంటారని అన్నారు. కానీ మతసామ్రాస్యాన్ని దెబ్బ తీసే విధంగా ఇఫ్తార్ విందుకు వెళ్లవద్దంటూ వసీం వ్యాఖ్యలు చేశారన్నారు. వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు గురించి మాట్లాడుతున్న మేయర్ వసీం గతంలో ఎన్ఆర్సి, సిఏఏ విదేశీ విద్యా వంటి వాటిపై గురించి ఎందుకు మాట్లాడలేదన్నారు. మైనార్టీలపై దాడులు జరిగినప్పుడు మీరు ఎక్కడున్నారని ప్రశ్నించారు. కనీసంమసీదులకుకూడా నిధులు ఇవ్వలేద న్నారు. మైనార్టీలకు పదవులు ఇస్తున్నా మని చెప్పి.. పథకాలు రద్దు చేశారన్నారు. మీరు మైనార్టీలు ద్రోహం చేశారు కాబట్టే 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి సైఫుద్దీన్ మాట్లాడుతూ ఇస్లాం మతం నుంచి మేయర్ వసీంను బహిష్క రించాలన్నారు. ముందు ఆయన అల్లాకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇఫ్తార్ విందుకు మీరు వెళ్ళవద్దని చెప్పినా.. పెద్ద ఎత్తున మైనార్టీలు పాల్గొని తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికారన్నారు. సోషల్ మీడియాలో మీరు చేసిన ప్రచారాలను చూసి మైనార్టీలు చీత్కరించుకుం టున్నారన్నారు. గత 40 సంవత్సరాలుగా మైనార్టీల పక్షాన తెలుగుదేశం పార్టీ ఉందన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు తాము వ్యతిరేకమని చంద్రబాబు ఇప్పటికే స్పష్టం చేశారని దీనిపై కమిటీ కూడా వేసినట్లు వివరించారు. ఐదేళ్లపాటు మైనార్టీలకు ద్రోహం వైసీపీని ప్రజలంతా బాయ్ కాట్ చేయాలన్నారు. మరోవైపు మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జేఎం బాషా, నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, మైనార్టీ నాయకుడు ఖాలందర్ లు మాట్లాడుతూ మేయర్ వసీం ఏ మాత్రం అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని.. ఆయన వ్యాఖ్యలు మతసామరస్యాన్ని, ఐక్యతను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. గతంలో ఈ హిజాబ్ ను వ్యతిరేకించినప్పుడు మీరు ఏమయ్యారని ప్రశ్నించారు. వైసిపి హయాంలో ఎవరికి మేలు జరిగిందో ఒకసారి సమాధానం చెప్పాలన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంతో మంది మైనార్టీలకు పదవులు ఇచ్చారని వారు ఆ పదవులకు వన్నెతెచ్చే విధంగా వ్యవహరించా రన్నారు. మైనార్టీల గురించి అసెంబ్లీలో మాట్లాడిన అప్పటి డిప్యూటీ సీఎం నారాయణ గురించి మీరు ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. వైసిపి హయాంలో వక్ఫ్ ఆస్తులు పెద్ద ఎత్తున అన్యాక్రాంతమయ్యాయన్నారు. తెలుగుదేశం పార్టీ మరీ ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆస్తులను పరిరక్షణ కోసం పని చేస్తున్నారని స్పష్టం చేశారు.

# సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి విరాళం

– కోటన్ కారి బాలాజీ రావ్, నాగుబాయీ దంపతులు



**కూడేరు మార్చి 28 మనంన్యూస్:** కూడేరు మండలంలోని ప్రసిద్ధి చెందిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి నూతన రథ నిర్మాణానికి కూడేరు గ్రామానికి చెందిన కో టన్ కారి బాలాజీరావు, నాగుబాయి ,దంపతులు, సోమవారంసంగమేశ్వర స్వామి ఆలయంలో 25,516 నగదు ను ఆలయ అభివృద్ధి నిర్వహకులకు అందజేశారు, ఈ సందర్భంగా బాలాజీ రావు మాట్లాడుతూ.. సంగమేశ్వరస్వామిఆశీస్సులతో నావంతు సహాయం గా ఆలయ అభివృద్ధికి నగదును అందజేశానుఅని తెలిపారు. అనంతరం ఆలయ పూజారి మహేష్ స్వామి బాలాజీ రావు కుటుంబ సభ్యుల పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేసి, శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో, బాలాజీ రావు కుటుంబ సభ్యులు, చెన్నకేశవరావు, శారదా భాయి, తనుశ్రీ, యశ్వంతరావు, కూడేరు ఎంపీటీసీ భర్త తోపుధర్తి రామాంజనేయులు, అంకే రమేష్, అంకె సంగప్ప, అమిద్యాల రాము, మల్లికార్జున, కుమ్మర వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు...

# సోమగట్టలో సివిల్ రైట్స్ డే



**చిలమత్తూరు, మార్చి 28, మనం న్యూస్:** మండల పరిధిలోని సోమగట్టలో సివిల్స్ రైట్స్ డే నుశుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా పాల్గొన్నారు. చట్టాలు, పౌర హక్కులపై అవగాహన కల్పించారు. పోలీసులతో పాటు రెవెన్యూ, తదితర అధికారులు సంయుక్తంగా వెళ్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులకు రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

# పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజు పార్టీ కార్యాలయ నిర్మాణానికి శ్రీకారం

– శ్రీనగర్ కాలనీలో నేడు అర్బన్ పార్టీ కార్యాలయానికి భూమి పూజ - నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం సిటీ ప్రతినిధి, మార్చి 28 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున అనంతపురం నగరంలో అర్బన్ టీడీపీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ జరగనుంది. ఇందుకోసం నగరంలోని శ్రీనగర్ కాలనీలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. నేడు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రతి వాడలోనూ పసుపు జెండా ఆవిష్కరణ జరగాలని సూచించారు. అదే సమయంలో అర్బన్ పార్టీ నూతన కార్యాలయం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉన్న అర్బన్ కార్యాలయానికిసమీపంలోనేపార్టీకార్యాలయం నిర్మించాలని భావించారు.నేడు జరిగే భూమి పూజ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే దగ్గుపాటిపిలుపునిచ్చారు.పార్టీఆవిర్భావ దినోత్స వం రోజునే కార్యాలయ నిర్మాణం కూడా ప్రారంభ మవుతు ఒడ టంసంతోషంగాఉందన్నారు.ఇదిఎప్పటికీ గు ర్తుండేలా కార్యక్రమాన్నినిర్వహించాలనిపార్టీముఖ్యనాయకుల్ని ఆదేశించారు..

# ఘనంగా పదవి విరమణ కార్యక్రమం



**అనంతపురం సిటీ ప్రతినిధి, మార్చి 28 మనం న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సర్వీస్ ఇంజనీర్ గా పనిచేస్తున్న కటారి తార మోహన్ రావు వైద్య ఆరోగ్య శాఖలో 40 సంవత్సరాలుగా పనిచేస్తూ ఈనెల 31వ తేదీన పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఈరోజు వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ భవనం నందు ఆ శాఖ సిబ్బంది పదవీ విరమణ సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి డిఎంహెచ్ఓ డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ తారా మోహన్ రావు గారు 1984 నుండి వైద్య ఆరోగ్య శాఖలో సుదీర్ఘంగా 40 సంవత్సరములు పాటు పనిచేసి సంపూర్ణ ఆరోగ్యంతో పదవి విరమణ పొందడం అభినందించ దగ్గ విషయమని తెలిపారు. ప్రస్తుతం అనంతపురం జిల్లా వైద్య శాఖ కార్యాలయంలో సర్వీస్ ఇంజనీర్ గా ఉంటూ కర్నూలు చిత్తూరు జిల్లాలో ఇంచార్జ్ సర్వీసింగ్ ఇంజనీరుగా పనిచేస్తూ జిల్లాలో 104, 108 వాహనాల పర్యవేక్షణ ఇంజనీర్ గా కూడా ఉండడం ఈయన ఉద్యోగ అంకిత బావ బాధ్యతలకు నిదర్శనమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యుగంధర్, డాక్టర్ అనుపమ జేమ్స్ డాక్టర్ రవిశంకర్,డిఎంఓ ఓబులు, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్రావు, ఇతర సిబ్బంది శ్రీనివాసులు, విజయ భాస్కర్ రెడ్డి, కమలాకర్ రాజు, రీగన్,సురేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లుకి వ్యతిరేకంగా ముస్లింల శాంతియుత నిరసన

– గోరంట్లలో నల్ల రిబ్బన్ల నిరసన

**గోరంట్ల, మార్చి 28 మనంన్యూస్:** గోరంట్ల పట్టణంలోని జమియత్ ఉలమా– ఏ హింద్ ఆధ్వర్యంలో అన్ని మసీదులలో శుక్రవారం నమాజు తర్వాత, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లు ముస్లిం సమాజానికి చాలా అన్యాయం చేకూర్చేలా ఉన్న ఈ నల్ల చట్టాన్ని వ్యతిరేకిస్తూ గోరంట్ల పట్టణంలోని అన్ని మసీదులలో కుడి చేతికి నల్ల బ్యాడ్జి కట్టుకొని ఈ వక్ఫ్ బోర్డ్ అమెండ్మెంట్ బిల్లుకి వ్యతిరేకంగా ముస్లింలు శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి మసీదు యొక్క కమిటీ పెద్దలు, జమియత్ ఉలమా సభ్యులు మత పెద్దలు, యువకులు మరియు గోరంట్ల ముస్లింలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ది గుత్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకును మరింత బలోపేతం చేస్తాం : బ్యాంక్ చైర్మన్



**గుత్తి రూరల్ మార్చి 28 ( మనంన్యూస్):** అనంతపురం జిల్లాలో మరో 3 నూతన కోఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్ లను ప్రారంభం చేయనున్నట్లు ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఛైర్మన్ అబ్దుల్ జిలాన్ శుక్రవారం బ్యాంకు సీఈఓ,డైరెక్టర్లతో కలిసి మీడియా సమావేశంలోతెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో జిల్లాలో మూడు నూతన బ్రాంచ్ లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏపీ రాష్ట్రంలో ప్రకాశం,నెల్లూరు జిల్లాలో కూడా బ్యాంకును త్వరలో స్థాపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం నాలుగు బ్రాంచ్ లుగాను ప్రస్తుతం 222 కోట్లు టర్న్ అవర్ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ది గుత్తి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్ అబ్దుల్ జిలాని,వైస్ చైర్మన్ కే రామ్మోహన్,సీఈవో మహేశ్వర ప్రసాద్ , డైరెక్టర్లు కృష్ణా నాగరాజు ,నాగరాజు, మధుసూదన్ గుప్తా, దాదా,వెంకటేష్ ,వెంకీ ,జక్క వీరన్న ,మాబు,రంగప్రసాద్,ప్రొఫెషనల్ డైరెక్టర్లు కాజా మొహిద్దిన్,ఎంవి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# చట్టాలపై అవగాహన ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ కుమార్



**చిలమత్తూరు, మార్చి 28, మనంన్యూస్:** ప్రజలందరూ చట్టాలపైన అవగాహన కలిగి ఉండాలని హిందూపురం సీనియర్ జడ్జి శ్రీధర్ కుమార్ ఆకాంక్షించారు. చిలమత్తూరు మండలంలోని వడ్డిచెన్నంపల్లి, కొడికొండ గ్రామాల్లో శుక్రవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్జి శ్రీధర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సును ఉద్దేశించి జడ్జి మాట్లాడుతూ రాజ్యాంగంలోని హక్కులపైనా, చట్టాలపైనా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఆడ పిల్లల భద్రత అందరి బాధ్యత అన్నారు. మహిళలను సమాన దృష్టితో చూసినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. నేడు ప్రతి రంగంలోనూ మహిళలు రానిస్తుండడం అభినందనీయమన్నారు. బాలబాలికలందరూ ఉచిత నిర్బంధ విద్య పొందే హక్కు ఉందని గుర్తుచేశారు. పాఠశాల స్థాయి నుంచే చట్టాలు, హక్కులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం న్యాయవాదులు, డిప్యూటీ తహసీల్దార్ బి.జగన్నాథ్, ఎంపీడీఓ రమణమూర్తి, ఎస్సై మునీర్ అహ్మద్, ద్వాక్రా ఏటీఎం సువర్ణమ్మ, డాక్రా మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# హృదయాలను ఆకట్టుకున్న సత్యహరిచంద్ర పౌరాణిక నాటకం

- ప్రభుత్వ సుజనాత్మక సమితి,భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గొప్ప ఉచిత నాటక ప్రదర్శనం



**గార్లదిన్నె మార్చి 28, మనంన్యూస్:** మండల పరిధిలోని కొప్పులకొండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మక భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గురువారంరాత్రి నిర్వహించిన సత్యహరిశ్చంద్ర అను గొప్ప ఉచిత రంగస్థలం పౌరాణిక నాటక ప్రదర్శనం ప్రజలను ఎంతగానో ఆకట్టుకొని రమ్మింప చేసినది. తెలుగుభాషా పటుత్వం,సాంప్రదాయాలు, కట్టుబాట్లు, రంగస్థల పౌరాణికం,దినదినమూ కనుమరుగౌతున్న తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం బీద కళాకారుల సహాయార్థమై ఉచిత రంగస్థల పౌరాణిక నాటకాలు మంజూరు చేసినది. అందులో భాగంగా పామిడి స్వరరాగ నాటక కళా సమితి ఉచిత శిక్షణాలయంకు రెండు నాటకాల మంజూరు చేయగా అందులో భాగంగా కొప్పులకొండ గ్రామంలో గురువారం రాత్రి 9 గంటల నుంచి 4 గంటల వరకు ప్రదర్శించిన సత్య హరిశ్చంద్ర నాటకం చూపరులను ఎంతగానో ఆకట్టుకుని రమ్మింపచేసింది. ఇందులో నరహరి దేవరాజు రమణమూర్తి పుంజా కృష్ణారావు ఆంటోని నారాయణరెడ్డి మస్తాన్, సుధాకర్ సుబ్బన్న,అనిత కుమారి నాగవేణి తదితరులు పోటాపోటీగా వారి వారిమధురగాన, నటనాచాతుర్యాన్ని ప్రదర్శించగా ఆంజనేయరాజు దేవరాజు ఆనంద్‌శివకృష్ణసంగీతవాయిద్యాలుఅందించారు.ప్రభుత్వం పేదకళాకారులకు ఇలాంటి నాటకాలు మరిన్ని మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# చట్టాలపై విస్తృత అవగాహన కలిగి ఉండాలి

- బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు - సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్



**హిందూపురం టౌన్ మార్చి 28 (మనంన్యూస్):** చట్టాలపై ప్రజలు విస్తృత స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని హిందూపురం సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్ సూచించారు. సమాజంలోని ప్రతి అంశం చట్టంతో ముడిపడి ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. శుక్రవారం చిలమత్తూరు మండల పరిధిలోని వడ్డి చెన్నంపల్లిలో బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు అనే అంశాలపై న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో డిప్యూటీ తహసీల్దార్ జగన్నాథం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమణమూర్తి, ఏపీఎం సువర్ణ, ఏపీపీ ఇందాద్, ఏజీపీ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి అంశం చట్టంతో ముడిపడి ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు వాటిపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా పిల్లల ప్రవర్తన పై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలన్నారు. రాజ్యాంగం ప్రకారం 18 ఏళ్ల లోపు అమ్మాయిలకు వివాహాలు చేయడం నిషేధం అన్నారు. అలా ఎవరైనా వివాహాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. దీనికి తోడు చిన్న పిల్లలు, మహిళల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన తరమైన శిక్షలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎక్కడైనా అలాంటి అఘాయిత్యాలు చోటు చేసుకుంటే తప్పకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇకపోతే న్యాయవాదులను ఏర్పాటు చేసుకొని సమస్యను పరిష్కరించుకోలేని ప్రజలకు ఉచిత న్యాయ సహాయం పొందేందుకు కూడా అవకాశం ఉంటుందని తెలియజేశారు. దీనికి తోడు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. న్యాయస్థానాల పరిధిలో నిర్వహించే ఇలాంటి సదస్సుల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపారు. అనంతరం న్యాయమూర్తి శ్రీధర్ ను మండల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, మురళి, రవిచంద్ర, ఈశ్వరప్ప, ఎస్సై మునీర్ అహ్మద్, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రకృతి రైతులుగా రామిరెడ్డి, సురేష్ రెడ్డిలకు సన్మానం

**అమడగూరు, మార్చి28. మనంన్యూస్ :** మండలంలోని కొట్టువారిపల్లి గ్రామానికి చెందిన చెట్లపల్లి రామి రెడ్డి, పట్రవాండ్లపల్లి గ్రామానికి చెందిన పట్రవాండ్లపల్లి గ్రామానికి చెందిన సురేష్ రెడ్డి లకు ఉత్తమ ప్రకృతి వ్యవసాయ రైతులుగా గుర్తించి వారికి శుక్రవారం స్థానిక ఐకెపి కార్యాలయంలో వ్యవసాయ సిబ్బంది, ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో రామిరెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా



రైతులుకి అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ప్రకృతి వ్యవసాయం పై సలహాలు సూచనలు ఇచ్చి రైతులను వ్యవసాయంలో మెలకువలు నేర్పించి మండలంలో ప్రకృతి వ్యవసాయాన్ని నిలబెట్టినందుకు రామిరెడ్డి నీ ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని పల్లవుర అభినందించారు. ఈ సందర్భంగా సన్మాన కర్త రామి రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించ వచ్చున్నారు. భవిష్యత్తులో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం భారతి, మహిళా సంఘాల ప్రతినిధులు, రైతులు , తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా అశ్వత్త నారాయణరెడ్డి

**హిందూపురం టౌన్ మార్చి 28 (మనంన్యూస్):** హిందూపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ రూరల్ మండల కన్వీనర్ అశ్వత్త నారాయణరెడ్డిని అధిష్ఠానం ఎంపిక చేసింది. ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర47 మార్కెట్ కమిటీలకు ఛైర్మెన్లను ప్రకటించిన తెలుగుదేశం పార్టీ47 మార్కెట్ కమిటీలకు గానుమొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేశారు.అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణప్రకటించిన 47 ఏఎంసి ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి.త్వరలోనే మిగిలిన మార్కెట్



కమిటీల ఛైర్మెన్లను ప్రకటించనున్నట్లు టిడిపి ప్రకటించింది.ఈ సందర్భంగా హిందూపురం మార్కెట్ యార్డ్ ఛైర్మన్గా ఎంపికైన అశ్వత్ నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ గా చైర్మన్ గాఅవకాశంకల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పద్మభూషణ్ అవార్డు గ్రహీత స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. హిందూపురం వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి వ్యాపార నిమిత్తం వచ్చే రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి వ్యాపార అభివృద్ధికి తోడ్పడుతానని తెలియజేశారు. అదే విధంగా మార్కెట్ యార్డ్ ఛైర్మన్గా ఎంపికకు సహకరించిన హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్త శ్రీనివాసరావు, వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర ,స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులకు ,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పుట్టినిల్లు ఆశ్రమానికి వాటర్ ప్యూరిఫైడ్ వితరణ

**అనంతపురం, మార్చి 28, మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చేస్తున్న సేవలను అభినందించి గుర్రం ఫ్యామిలీ కుటుంబ సభ్యులు ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ మిషనరీని అందజేశారు. గుర్రం మహేష్ వారి సతీమణి మాధురి వారి కుమార్తె వామిక వచ్చి మన పుట్టినిల్లు ఆశ్రమంలో ప్యూరిఫైడ్ వాటర్ ను ఏర్పాటు చేశారు. గుర్రం మహేష్ అమ్మ కీర్తిశేషులు శేషమ్మ గారి వర్ధంతి సందర్భంగా రూ. 25,000 విలువచేసే ఈ ప్యూరిఫైడ్ వాటర్ మిషనరీని విరాళంగా అందించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ..పుట్టినిల్లుఆశ్రమంలోఇప్పటికే విద్యార్థులకు ఉచితంగా ట్యూషన్ చెబుతున్నా మన్నారు. విద్యార్థులకు, ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, చిన్నారులకు ఈ వాటర్ ప్యూరిఫైడ్ మిషనరీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. వేసవికాలంలో ఈ మిషనరీని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. దాతల సహాయం ఎప్పటికీ మరువలేనిదని, ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామంటే దానికి కారణం దాతలేనని గుర్తు చేసుకున్నారు. దాతలు సహకారం ఉంటే మరింత మంది పేదలకుసహాయంచేయడానికికృషిచేస్తానని తెలిపారు. కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు




# కూరగాయలు ఈడిగ నాగభూషణం జ్ఞాపకార్థం నూతన రథం నిర్మాణం కొరకు విరాళం



**కూడేరు మార్చి 28 మనంన్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని కూడేరు గ్రామం నందు వెలిసిన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం నూతన రథం నిర్మాణం కొరకు దాతలు భారీగాకదిలివస్తున్నారు, కీర్తి శేషులు ఈడిగ కూరగాయల వ్యాపారి నాగభూషణం గౌడ్, ఆయన జ్ఞాపకార్థం వీరి భార్య వెంకటేశ్వరమ్మ, కుమారుడు చంద్రశేఖర్ గౌడ్, కోడలు వరలక్ష్మి, మనమండ్లు జ్ఞానేశ్వర్ గౌడ్, నితీష్ గౌడ్, నూతన రథం నిర్మాణం కొరకు 25,516 రూపాయలు విరాళంగా కార్యనిర్వాహకులైన గ్రామ పెద్దలకు అందజేశారు, ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన దాతలకు రథం నిర్వాహకులైన పెద్దలు ఆలయ అర్చకుడు మహేష్ స్వామి వారిని శాలువాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నూతన రథం కార్యనిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# "ఈద్ ముబారక్"

– ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

– ముస్లిం సోదరులకు రంజాన్ ముందస్తు శుభాకాంక్షలు

– ఎన్.ఆర్.ఐ విభాగ కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి



**గార్లదిన్నె మార్చి 28 మనంన్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఎన్.ఆర్.ఐ. కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం దగ్గర ఉన్న ఎస్.ఆర్.ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో ఇఫ్తార్ విందుకు మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్, వైఎస్ఆర్సిపి ముస్లిం సోదరులు హాజరయ్యారు. ముస్లిం సంప్రదాయ ప్రకారం టోపీ పవిత్ర కండువా ధరించుకొని ముస్లిం సోదరులతో కలిసి ఆలూరు సాంబశివారెడ్డి నమాజ్ చేశారు. అనంతరం వారికి ఇఫ్తార్ విందు అందజేశారు. "ఈద్ ముబారక్" అంటూ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అందరి ప్రార్ధనలు సఫలం కావాలని ఆకాంక్షించారు. అల్లా చల్లని ఆశీస్సులతో అందరూ బాగుండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముస్లిం నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## రీ సర్వేను సద్వినియోగం చేసుకోండి

– లోకోజిపల్లెలో భూ సర్వేపై ర్యాలీ – అవగాహన సదస్సుకు అన్యుహ స్పందన – తహసిల్దార్ రామనాథరెడ్డి

**అమాడగూరు మార్చి 28 మనంన్యూస్ :** ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా రైతుల భూములు రీ సర్వే చేసి భూ సమస్యలు పరిష్కరిష్కరించేందుకు రిసర్వేను ప్రారంభించిందని ఈ భూ సర్వేను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రామనాథ్ రెడ్డి పేర్కొన్నారు పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని లోకోజు పల్లి రెవెన్యూ గ్రామములో భూ సర్వేను తహసిల్దార్ రామనాథ్ రెడ్డి అనంతరం గ్రామంలో రైతులు , సిబ్బందితో కలిసి భూ సర్వేపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలో రైతులకు భూ సర్వే అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అమడగూరు మండలంలోని రెండవ విడత లో భాగంగా లోకోజిపల్లి గ్రామం లో తహసిల్దార్ రామనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రీ సర్వే పై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామనాథరెడ్డి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలనుండి భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులకు వారి భూములను రీ సర్వే ప్రక్రియ ద్వారా రైతులకు భూ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు రీ సర్వే ఎంత దోహదపడుతుందన్నారు రైతులు సహకరించి భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు , తదితరులు పాల్గొన్నారు.



# వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముస్లిం ఐక్య వేదిక నిరసన



**హిందూపురం టౌన్ మార్చి 28 మనంన్యూస్ :** హిందూపురం పట్టణంలో ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో అఖిల భారత టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అధ్యక్షతన నల్ల రిబ్బన్ కట్టుకొని ముస్లిం సోదరులు దాదాపు 20 మసీదుల దగ్గర ముస్లిం లు నల్ల రిబ్బన్ చేతికి కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంట్ లో ఆమోదం కోసం చట్టం చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక విధానానికి నిరసిస్తూ శుక్రవారం నమాజ్ కు వెళ్లే టప్పుడు ప్రతి ముస్లిం దేశవ్యాప్తంగా ఈ రోజు నల్ల రిబ్బన్ కట్టుకొని ప్రశాంతంగా ఏ నినాదాలు లేకుండా నిరసన వ్యక్తం చేయాలని ముస్లిం పర్సనల్ లాబోర్డు పెద్దలు మౌలానా సజ్జాడ్ నౌమానీ లాంటి మత పెద్దలు విజ్ఞప్తి చేశారు ఈ పిలుపును దేశమంతటా ఆచరించారు హిందూపురం ముస్లిం ఐక్య వేదిక మరియు ముస్లిం ప్రజా సంఘాలు ముస్లిం సోదరులు వేలాది మంది నిరసన చేశారు అఖిల భారత టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆస్తులు రైల్వేలు బ్యాంకులు అడవులు విమానాశ్రయాలు అంబానీ అదానీ కు కట్టబెట్టి నట్టే ముస్లిం సమాజం అల్లాహ్ పేరిట దానం చేసిన ముస్లి ఆస్తులు ముస్లిం సమాజం అభివృద్ధికి వినియోగిస్తుంటే ముస్లిం సమాజం అభివృద్ధి జీర్ణించుకోలేని కేంద్రం ముస్లిం అభివృద్ధి ఆటంకం కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం దుర్మార్గమైన వక్ఫ్ సవరణ చట్టం అమలు చేయటానికి ప్రయత్నిస్తోంది గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నితీష్ కుమార్ గారు చిరాగ్ పాశ్వాన్ఈ బిల్లు విషయంలో కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ విధానాన్ని వ్యతిరేకించిముస్లిం సమాజానికి బాసటగా నిలవాలని ముస్లిం ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేశాయి ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ మానవతా రక్త దాన సంఘం అధ్యక్షులు షేక్ షబ్బీర్ వైస్ చైర్మన్ జబీవుల్లా. బిలాల్ అమీన్. అబ్దుస్సలాం. చిటిక్ .ముజీబ్. తదితరులు దాదాపు 20 మసీదుల బయట ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు మస్జీద్ కౌనైన్ వైస్ చైర్మన్ జబీఉల్లా శాంతి నగర్ బిలాల్మస్జీద్ఆధ్వర్యంలోఅబ్రార్మసీదు ఆధ్వర్యంలో ఈ నిరసనలు జరిగాయి

# ప్రశాంతంగా ముగిసిన ఎంపీపీ ఉప సర్పంచ్ ఎన్నికలు

– అడుగడుగునా భద్రత...జిల్లా ఎస్పీ వి.రత్న పర్యవేక్షణ – ఎన్నికలు ముగిసేవరకు అవిశ్రాంతంగా 'ఖాకీ'ల విధులు





**పుట్టపర్తి మార్చి 28 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లాలో జరిగిన ఎంపీపీ ఉపసర్పంచ్ స్థానాల ఎన్నికలు పటిష్టమైన పోలీసు బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిశాయి. గత నాలుగు రోజులుగా జిల్లా ఎస్పీ వి.రత్న ఈ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీ ప్రణాళికతో బందోబస్తు నిర్వహించేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. రామగిరి,రొద్దం, గాండ్లపెంట, ఎంపీపీ స్థానాలు, పెనుగొండ మడకశిర నియోజకవర్గంలోని రాంపురం కల్లుమర్రి ఉపసర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి, అయితే రామగిరి గాండ్లపెంట ఎంపీపీ స్థానాలు ఎన్నిక వాయిదా పడింది.ఎన్నికల ప్రారంభమైనప్పటినుంచి ముగిసే దాకా జిల్లా ఎస్పీ ఆదేశాలతో ధర్మవరం కదిరి డిఎస్పీలు హేమంత్ కుమార్, శివన్నారాయణ ఆధ్వర్యంలో అడుగడుగునా భద్రతను పెంపొందించేలాపోలీసు సిబ్బందికి సూచనలిస్తూ ఎలాంటి సంఘటనజరగకుండాతగినజాగ్రత్తలు తీసుకున్నారు. ఎంపీపీఎంపికఒకరోజు ముందే రామగిరి ప్రాంతాలనుపోలీస్అధికారులుబందోబస్తు ఏర్పాట్లపై సూచ నలు చేశారు. డి.ఎస్.పిలు, సిఐలు , ఎస్సైలు, ప్రత్యేక పోలీసు బలగాలతో, ఇతర ప్రభుత్వశాఖలఅధికారులతో సమన్వయం చేసు కుంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకున్నారు.పోలీసు సిబ్బంది విధుల గురించి ముందే అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేయడంతోశుక్రవారంఎన్నికలు ప్రశాంతం గా ముగిశాయి.అత్యాధునికసాంకేతికపరిజ్ఞానంతో ఏర్పాటుచేసినడ్రోన్,సీసీకెమెరాలతోప్రత్యేక నిఘాపెట్టి పరిసరాలనుపోలీసులు జల్లెడ పట్టారు. ఎలాంటి సంఘటనలుజరగకుండాశాంతంగా ఎన్ని కలు జరిగేవిధంగాపోలీసులు అంకిత భావంతో విధులు నిర్వర్తించడంపట్లజిల్లాప్రజలుహర్షంవ్యక్తం చేశారు.

## ప్రభుత్వ రాయితీ వ్యవసాయ యాంత్రి కరణాలను సద్వినియోగం చేసుకోండి

– మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్



**అమరాపురం, మార్చి 28,మనంన్యూస్:** 2024-25 ఆర్థిక సంవత్సరంలో భాగంగా ప్రభుత్వం రైతులకు పంపిణీ చేసే రాయితీతో కూడిన వ్యవసాయ యాంత్రికరణలను అమరాపురం మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయశాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడిలతో రైతులకు అందిస్తున్న వ్యవసాయ యాంత్రి కరణ బ్యాటరీ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, టిల్లర్లు, గుంటకలు, మడకలు, బోదె గుంటకలు, సబ్సిడీ ధర లతో అందుబాటులో ఉన్నాయన్నారు.ఆసక్తిగల రైతులు ఆధార్ కార్డ్ జిరాక్స్, 1బి జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లతో ఆయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రం అధికారిని సంప్రదించవల్సిందిగా ఆయన తెలిపారు. ట్రాక్టర్ పరికరాలు తీసుకునే రైతులు అదనంగాట్రాక్టర్ఆర్సీనికూడాతమవెంట తీసుకెళ్లాలన్నారు. పరికరం యొక్క పూర్తి ధర, రైతు కట్టవలసినది, ప్రభుత్వ సబ్సిడీ వివరాలు అన్నికూడా దరఖాస్తు చేసుకునేటప్పుడే రైతులకు వివరించడం జరుగుతుందన్నారు.మరిన్ని వివరాలకు ఏఓతో పాటు రైతు సేవా కేంద్రం అధికారులను సంప్రదించలన్నారు.కావున మండలంలోని రైతులందరు కూడా ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాల్సిందిగా ఏఓ మంజునాథ్ కోరారు.

## రైతన్నలు అధిక దిగుబడులు సాధనకు

– అంకుర్ రకం మొక్కజొన్న విత్తనాలు ఎంతో ఉపయోగం

**మడకశిర, మార్చి 28,మనంన్యూస్:** ప్రస్తుతం నెలకున్న పరిస్థితులలో అధిక దిగుబడులు సాధించేందుకు అంకుర్ మొక్కజొన్న విత్తనాలు ఎంతగానో దోహద పడుతాయని రీజినల్ మేనేజర్ మనోజ్ కుమార్ తెలిపారు. మడకశిర మండలంలోని మరువపల్లి, అచ్చంపల్లి గ్రామాలరైతులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకుర్ కంపెనీకి చెందిన నాణ్యమైన మొక్క జొన్న విత్తనాలు సాగుతో అధిక దిగుబడులు సాధించేందుకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. అంకుర్ మొక్కజొన్నలు విత్తనాలు సాగుపట్ల రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం మార్కెట్లలో వివిధ రకాల మొక్కజొన్న విత్తనాలను పలు కంపెనీలు అందిస్తున్న విషయం తెల్సిందేనన్నారు. నాసిరకం విత్తనాలతో రైతులు పంటల సాగుచేస్తూ అధిక దిగుబడులు సాధించక నష్టపోతున్న విషయం విదితమేనన్నారు. అయినను నాణ్యమైన అంకుర్ మొక్కజొన్న విత్తనాలు సాగుతో రైతులకు మంచి ఫలితాలు ఇస్తున్నాయన్నారు.



మరువపల్లి గ్రామానికి చెందిన రైతు ఉమేష్ అంకుర్ మొక్క జొన్న విత్తనాలు సాగుతో మంచి దిగుబడులు సాధించి ఆదర్శ రైతుగా గుర్తింపు తెచ్చుకోవడంతో అంకుర్ కంపెనీ వారు రైతు ఉమేష్ కు శాలువాకప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంకుర్ కీర్తి సీడ్స్ సేల్స్ మేనేజర్ రామకృష్ణ,ఫీల్డ్ అధికారి విష్ణువర్ధన్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

# అనంతలో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయాలి



## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం మార్చి 28 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లాలో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. శుక్రవారం ఆయన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుతో కలిసి న్యూ ఢిల్లీ లో కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి రంజిత్ సింగ్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ప్రాసెసింగ్ రంగం అభివృద్ధిలో భాగంగా ఆహార ప్రాసెసింగ్ పథకాల అమలుపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రామాణీకరణ పథకం అమలు గురించి మాట్లాడారు. ఈ పథకంలో భాగంగా తిరుపతి, విశాఖపట్నం జిల్లాల్లో మంజూరైన రెండు ఇన్‌క్యుబేషన్ సెంటర్ల ప్రగతి గురించి చర్చించడం జరిగింది. తిరుపతి ఇన్‌క్యుబేషన్ సెంటర్‌ను త్వరలో ప్రారంభించడానికి నిర్ణయించారు. ఇది ఆ ప్రాంతంలోని సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలవనుందన్నారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ, ప్రధాన్ మంత్రి కిసాన్ సంపద యోజన్‌పథకాల అమలును మరింత మెరుగుపరిచే వ్యూహాలు, నిధుల సద్వినియోగం గురించి చర్చించారు. అనంతపురం జిల్లాలో ప్రధానంగా ఉద్యాన పంటల అభివృద్ధి కోసం జిల్లాలో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు. దీనితో మరింత మందికి ప్రయోజనాలు అందగలవన్నారు. వీరి కలయిక ద్వారా ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ప్రాసెసింగ్ రంగాన్ని బలోపేతం చేసి, యువ పారిశ్రామికవేత్తలు, రైతులు, చిన్న తరహా వ్యాపారాలకు కొత్త అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్న ప్రతిబద్ధత వ్యక్తమైంది.



# మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి ఘన సత్కారం

## – పలమనేరు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ట్రస్టు



**మడకశిర, మార్చి 27,మనంన్యూస్:** చిత్తూరు జిల్లా, పలమనేరు తెలుగు సాంస్కృతిక సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో మడకశిర స్థానిక మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి శాలువా కప్పి, పూలమాలవేసి, మెమోంటోనందించి ఘనంగా సత్కరించారు. పలమనేరులో శుక్రవారం నిర్వహించిన ఓ ముఖ్యమైన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేను వారు ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన తరుణంలో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలుగు సాంస్కృతిక సమితి ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ డాక్టర్ తిప్పేస్వామి పలమనేరు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అందుకే తాము డాక్టర్ ను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఘనంగా సత్కరించడం జరిగిందని వారు వివరించారు.

# ప్రజలకు, రైతులకు మీరు జవాబుదారీగా పని చేయండి

- నూతన సబ్ స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన
- 4సబ్ స్టేషన్ల పరిధిలో 16మందికి నియామక పత్రాలు అందజేత

**అనంతపురం, మార్చి 28 మనంన్యూస్ :** గ్రామాల్లో ఉన్న ప్రజలకు, రైతులకు మీరు జవాబుదారీగా పని చేయాలని సబ్ స్టేషన్ నూతన షిఫ్ట్ ఆపరేటర్లకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలో నూతనంగా నిర్మించిన సబ్ స్టేషన్లలో ఆపరేటర్లకు ఆమె నియామక పత్రాలు అందజేశారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో నియామక పత్రాలు అందుకున్న ఆపరేటర్లు ఎమ్మెల్యేసునీతకుధన్యావాదాలుతెలిపారు. రామగిరి మండలం కుంటిమద్ది, చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం, అనంతపురం రూరల్ పరిధిలోని ఉప్పరపల్లి, కొడిమి గ్రామాల్లో ఏర్పాటైన విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని వీరు ఒకటవ తేది నుంచి విధుల్లోకి వెళ్లనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



సునీత మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్యలతో ప్రజలు ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటారన్నారు. ముఖ్యంగా రైతుల కష్టాలు వర్ణనాతీతంగా ఉంటాయన్నారు. ఇలాంటి సమయంలో విద్యుత్ శాఖలో పని చేసే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలన్నారు. ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా.. అది పరిష్కారమయ్యే వరకు శ్రమించాల్సి ఉంటుందన్నారు. ఎక్కడైనా సిబ్బంది పై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# రామగిరి ఎంపీపీ ఎన్నిక నేపథ్యంలో జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ హౌస్ అరెస్ట్



**అనంతపురం మార్చి 28 మనంన్యూస్ప్రతినిధి :** రామగిరి మండల పరిషత్ అధ్యక్ష పదవికి శుక్రవారం ఎన్నిక లు జరిగాయి. ఇందుకోసం ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ వెళ్తున్నారన్న విషయం తెలుసుకున్న పోలీసులు ఉదయమే జడ్పీ ఆవరణంలోని ఆమె ఇంటికి చేరుకొని ఆమెను హౌస్ అరెస్టు చేశారు. ఈ విషయం తెలియగానే అనంతపురము వై.యస్.ఆర్.సి.పి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట రామి రెడ్డి, వై.యస్.ఆర్.సి.పి పంచాయితీ రాజ్ విభాగ అధ్యక్షులు వెన్నపూస రవీంద్రా రెడ్డి, వై.యస్.ఆర్.సి.పి నగర అధ్యక్షులు సోమశేఖర్ లతో పాటు పలువురు వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు బోయ గిరిజమ్మనివాసానికివెళ్లి ఆమెను పరామర్శించి, సంఘీభావాన్ని ప్రకటించారు



# పెంచిన కరెంటు చార్జీలను ఉపసంహరించాలి : సీపీఎం

- స్మార్ట్ మీటర్లు ఏర్పాటు వద్దు – సెకి ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి
- ప్రభుత్వ నిర్ణయాలను నిరసిస్తూ పార్టీ నేతల ధర్నా






**అనంతపురం, మార్చి 28, మనంన్యూస్ :** ప్రజల నడ్డి విరిచేలా కూటమి ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని, అదేవిధంగా స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేయాలని, సెకి ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్తు ఎస్ ఈ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించారు. కామ్రేడ్ వెంకటనారాయణ అధ్యక్షతన ధర్నా చేపట్టిన ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్, జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప హాజరై మాట్లాడుతూ గతంలో జగన్ ప్రభుత్వం సెకీతో, ఆదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను అలాగే స్మార్ట్ మీటర్ల ఏర్పాటును టిడిపి కూటమి అధికారంలోకి వస్తే రద్దు చేస్తాం అని చెప్పిన నేతల మాటలు నీటి మూటలయ్యాయని విరుచుకుపడ్డారు. ఈరోజు వాటినే అమలు చేస్తూ 16 వేల కోట్ల మేరకు ప్రజలపై భారం మోపారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సర్దుబాటు, ట్రూ ఆప్ పేరుతో ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపారు. అదేవిధంగా ఎవరి ప్రయోజనాల కోసం షిరిడి సాయి ఎలక్ట్రికల్ కంపెనీ కోసం జగన్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని చేసుకొని ఒక్కో స్మార్ట్ మీటర్ 16 వేల భారాన్ని మేము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని చెప్పిన కూటమి నాయకులు తీరా అధికారంలోకి వచ్చి10 నెలల తర్వాత గతం కంటే స్పీడ్ గా ఏర్పాటు చేయడం ఎంత వరకు న్యాయమని పార్టీ నేతలు ధ్వజమెత్తారు. గతంలో వ్యతిరేకించిన అదాని, శిరిడి సాయి కంపెనీలకే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వ్యవహారాన్ని కట్టబెట్టడం చూస్తే ఎవరు అధికారంలో ఉన్న కంపెనీల ప్రయోజనాల కోసమే పని చేస్తున్నారని విమర్శించారు. ప్రజలపై వేసే చార్జీల భారాన్ని సిపిఎం, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, అదే విధంగా సెకీతో చేసుకున్న ఒప్పందం వందల కోట్లు లంచాలు ఇచ్చి రాష్ట్రంలో ఈ పద్ధతిని అమలు చేస్తున్నారంటే ఆ కంపెనీల ప్రయోజనాల కోసం గత , ప్రస్తుత ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేయడానికి దొందూ దొందే నన్న చందంగా మారిందన్నారు. ప్రజలపై వేస్తున్న భారాలు ఒక వైపు పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు మరోవైపు మోయలేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులుఎదుర్కొంటున్నారనిఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, సెఖి ఒప్పందాలను రద్దు చేయాలని లేనిచో భవిష్యత్తులో ఈ ప్రజా వ్యతిరేక విధా నాలకు వ్యతిరేకంగా పోరాడుతామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేంద్ర, బాల రంగయ్య, చంద్రశేఖర్ రెడ్డి , సావిత్రమ్మ, కృష్ణమూర్తి, నగర కార్యదర్శి రామిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు తరిమెల నాగరాజు , పరమేష్, నగర కమిటీసభ్యులుప్రకాష్,మసూద్,ఇర్ఫాన్, వెంకటేష్, జీవ,ఓబులేసు,ఎర్రిస్వామి, పోతులయ్య, విరుపాక్షి, ఇస్మాయిల్, డేవిడ్, బొట్టు రాజు,శంకర్, శంషాద్, చంద్రిక, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ

**పెనుకొండ మార్చి 28 మనంన్యూస్ :** మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు మాజీ సింగల్ విండో అధ్యక్షులు జి లక్ష్మీనారాయణ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు పోతిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కార్యకర్తల సంక్షేమమే టిడిపి లక్ష్యమని నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రులు నారా లోకేష్ సవితమ్మకు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నరేష్, ముత్యాలప్ప, నాగరాజు, డీలర్ నాగరాజు, స్కూల్ చైర్మన్ విశ్వనాథ్, కే రామాంజనేయులు, ముజాఫర్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలి

– ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేపట్టాలి – వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 28 మనంన్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పథకం కింద ఏప్రిల్ 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంత పురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి సంబంధించిన సన్నద్ధతపై డిఆర్డీఏ, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మొత్తం పెన్షన్లు 2,79,165 ఉండగా, పెన్షన్ల మొత్తం 123.76 కోట్ల రూపాయలు పంపిణీ చేయాల్సి ఉందని, ఇందుకు సంబంధించి అన్ని విధాల సన్నద్ధం కావాలన్నారు. ఏప్రిల్ 1వ తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలని,



ముందుగా వెళ్ళరాదన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి అవినీతికి తావివ్వరాదన్నారు. లబ్ధిదారులను మంచి మాటలతో పలకరించాలని, వృత్తిపరమైన ప్రవర్తన ముఖ్యమైనదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పెన్షన్ల పంపిణీకి సంబంధించి పేదల సేవలో ప్రభుత్వం అని చెప్పడం జరిగిందని, ఎలాంటి హడావుడి లేకుండా పెన్షన్లను పంపిణీ చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి శనివారంలోగా బ్యాంకుల నుంచి డబ్బులు డ్రా చేసుకొని పెట్టుకోవాలని, ఈ విషయమై ఆయా మండలాల ఎంపీడీవోలు బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతివారం రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ కు సంబంధించి సంబంధిత లబ్ధిదారులతో మాట్లాడి ఏం జరిగిందనేది అనలైజ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) సర్వే కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి విజయవాడలో ప్రారంభించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. జిల్లా నుంచి బస్సు ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థులు, రైతులు, లేబర్స్ ను గుర్తించి అక్కడికి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమం కోసం లైజన్ అధికారులను నియమించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోడిఆర్డిఏపిడి ఈశ్వరయ్య, ఎల్డిఎం నర్సిం గరావు, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, లేబర్ డీసీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు,తదితరులు పాల్గొన్నారు.

## రూ.18.17 లక్షల విలువ చేసే 10 డ్రోన్ కెమేరాలను అందజేసిన అర్జాస్ స్టీల్ ప్రయివేట్ లిమిటెడ్

అనంతపురం జిల్లా పోలీసుల అందుబాటులో 21 డ్రోన్ కెమేరాలు



**అనంతపురం క్రైమ్ మార్చి 28 మనంన్యూస్ :** జిల్లా పోలీసుశాఖ డ్రోన్ వ్యవస్థను బలోపేతం చేసింది. ప్రతీ రెండు పోలీసు స్టేషన్లకు ఒక డ్రోన్ కెమేరా ప్రకారం కేటాయించి నిఘా పటిష్టం చేశారు. కమ్యునిటీ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రూ. 18.17 లక్షల విలువ చేసే 10 డ్రోన్ కెమేరాలు అందజేసిన “అర్జాస్ స్టీల్ ప్రయివేట్ లిమిటెడ్, తాడిపత్రి” వారిని అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్ శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేసిన ఎస్పీ డ్రోన్స్ ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రద్దీగా ఉండే జంక్షన్లు పర్యవేక్షించడం ద్వారా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ కుండా ట్రాఫిక్ నిర్వహణకు...దొంగల్ని గుర్తించడం, పారిపోతున్న వారిని ఛేజ్ చేయడం, బందోబస్తులు, బహిరంగ సభలు, జాతరలు/ ఊరేగింపు సమయంలో జన సమూహాన్ని పర్యవేక్షించడం ద్వారా క్రౌడ్ మేనేజ్మెంట్ తో అవాంఛనీయ సంఘటనలు నిలువరించుట... అమ్మాయిలను ఈవ్ టీజ్ చేయడం, ఒంటరిగా వెళ్లే మహిళలు కావచ్చు లేదా వ్యక్తులునైనా బెదిరించడం, చైన్ స్నాచింగ్, చోరీలు వంటి నేరాలకు పాల్పడే వారికి డ్రోన్లతో చెక్ పెట్టవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. అంతే కాకుండా... హైవేలపై బైక్ రేసులు అరి కట్టుట, రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలను పసిగట్టడం, డ్రగ్స్ విక్రయం/సేవించడం, మారుమూల ప్రాం తాల్లో నాటుసారా తయారీ, పేకాట స్థావరాలు, శివార్లలో ఓపెన్ డ్రింకింగ్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేయడం వంటి చట్టవ్యతిరేక/అసాంఘిక కార్యకలా పాలపై నిఘా ఉంచి వాటిని నియంత్రించడంలో ఈ డ్రోన్స్ బాగాఉపయోగపడతాయన్నారు. కొన్ని సందర్భాలలో పోలీసులు భౌతికంగా వెళ్లలేని నిర్మానుష్య ప్రదేశాలకు డ్రోన్లను పంపి అక్కడి పరిస్థితులను సమీక్షించుకునే వీలుంటుంది. పోలీసు విధులకు టెక్నాలజీతో కూడిన డ్రోన్ల సేవలు తోడైతే జిల్లా ప్రశాంతంగా ఉంచేందుకు వీలుంటుందన్నారు. ఇదివరకే జిల్లా పోలీసుశాఖకు వితరణగా సామాజిక బాధ్యతలో భాగంగా రూ. 10 లక్షలు విలువచేసే 6 డ్రోన్ కెమేరాలను అందజేసిన జిందాల్ స్టీల్ కంపెనీ వారిని మరియు రూ. 3.10 లక్షల విలువ చేసే 02 డ్రోన్ కెమేరా లను అందజేసిన సప్తగిరి క్యాంపర్ ప్రయివేట్ లిమిటెడ్ వారి సేవలను ఈసందర్భంగా జిల్లా ఎస్పీ గుర్తు చేసుకుంటూవారినిఅభినందించారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి అర్జాస్ స్టీల్ ప్రయివేట్ లిమిటెడ్ ఎక్స్టర్నల్ రిలేషన్స్ హెడ్ ఎం.నరేందర్ , ఎక్స్టర్నల్ రిలేషన్స్ అసిస్టెంట్ మేనేజర్ ఆర్ వెంకటేష్, సైబర్ విభాగంసి.ఐ షేక్ జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు నిరంతరం నైట్ పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు




**అనంతపురం క్రైమ్ మార్చి 28 మనంన్యూస్ :** జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో కిందిస్థాయి సిబ్బంది నుండీ డీఎస్పీల వరకు అప్రమత్తంగా విధులు నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపోదించేందుకు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది రాత్రి వేళల్లో గస్తీ విధులు పటి ష్టంగా చేపట్టారు. కింది స్థాయి సిబ్బంది నుండీ ఎస్సైలు, సి.ఐ లు, డీఎస్పీల దాకా రాత్రి వేళ మరింత అప్రమత్తతో గస్తీ విధులు, పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. బీట్ తనిఖీ అధికారులు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. బీట్ తనిఖీ అధికారులు తరచూ బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించేలా చేస్తున్నారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేసి అనుమానాస్పద/కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీశారు. పాత నేరస్తులు, అనుమానితులు, చెడు నడత కలిగిన వారి పై నిఘాను పెడుతున్నారు. దొంగతనాలు, గంజాయి అక్రమ రవాణా, అక్రమ మద్యం, చట్టవ్యతిరేఖ/అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేకనిఘాఉంచుతూకట్టడిచేస్తున్నారు. దేవాలయాలు, ఎటిఎం కేంద్రాలు, ఇతర ముఖ్య వ్యాపార సముదాయాలు వద్ద అప్రమత్తంగా తిరుగుతూ అనుమానాస్పద వ్యక్తులను విచారించి తనిఖీ చేస్తున్నారు. రాత్రిపూటదొంగతనాలు, అల్లర్లు/గొడ వలు జరగకుండా, కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిలపైమద్యం సేవించి వాహనాలు నడిపే వారిపైచట్టపరమైనచర్యలు తీసుకుం టున్నారు.



## కందేపల్లిలో “ సివిల్ రైట్స్ డే “ నిర్వహణ

చట్టాలు, పౌర హక్కుల గురించి గ్రామీణుల్లో అవగాహన




**అనంతపురం క్రైమ్ మార్చి 28 మనంన్యూస్ :** అనంతపురం జిల్లాలో ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు బొమ్మనహాళ్ మండలం కందేపల్లి గ్రామంలో ఎస్సై నబి రసూల్ ఆధ్వర్యంలో పోలీసులు ఈరోజు “ సివిల్ రైట్స్ డే “ ( పౌర హక్కుల దినోత్సవం) ను నిర్వహించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో పోలీసులతో పాటు రెవెన్యూ, తదితర అధికారులు సంయుక్తంగా వెళ్లి రాజ్యాంగంలోని చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన చేశారు.

## చిన్నజలలాపురంలో గడ్డివాము దగ్ధం

– రెండు లక్షల ఆస్తి నష్టం...



**సింగనమల మార్చి 28 మనంన్యూస్ :** సింగనమల మండలం చిన్న జలాలపురం చెందిన మంగళ వెంకటేశ్వర్లకు చెందిన గడ్డివాము మధ్యాహ్నం దగ్ధమైంది గడ్డివాము దగ్ధం కావడం వల్ల రైతుకు దాదాపు రెండు లక్షల రూపాయలు ఆస్తినష్టం కలిగినట్లు రైతు వెంకటేశ్వర్లు బోరున విలపించారు గడ్డివాము దగ్ధమైతున్న సందర్భంలో సింగనమల గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణ శ్రీ కి విషయం తెలియజేయగా వెంటనే స్పందించిన శాసనసభ్యురాలు ఫైర్ ఇంజన్ సిబ్బందిని హుటాహుటిన చిన్న జలలాపురనికి వెళ్లవలసిందిగాఆదేశాలుజారీచేయడమైనది ఫైర్ ఇంజన్ సిబ్బంది వచ్చేలోపు దాదాపు కాలి బూడిదైనది వెంటనే స్పందించిన గౌరవ శాసన సభ్యురాలికి అక్కడున్న రైతులు బాధిత రైతు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమైనది

## గుమ్మేపల్లి గ్రామ పంచాయతీలో వీధిలైట్లు ఏర్పాటు

**సింగనమల మార్చి 28 మనంన్యూస్ :** సింగనమలమండలంగుమ్మేపల్లి గ్రామ పంచాయతీలోని గుమ్మేపల్లి ఏకుల నాగేపల్లి గ్రామాలలో ఉగాది పండుగ సందర్భంగా గ్రామాలలోవీధిలైట్లుసర్పంచ్‌డేగల లలితమ్మ అనం తపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వ కార్యదర్శి డేగల కృష్ణమూర్తి పాడైపోయిన వీధిలైట్లు స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా గుమ్మేపల్లి గ్రామపంచాయతీ ప్రజలు సర్పంచ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమైనదిఈకార్యక్రమంలో పంచాయతీ అధికారి నాగరాజు సచివాలయ వెల్ఫేర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



## గౌనిపల్లిలో ఇంటింటికి 104 సేవలు

**ఓడిచెరువు, మార్చి28,మనంన్యూస్:** మండలంలోని అల్లాపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గౌనిపల్లి గ్రామంలో వైద్యాధికారి కమల్ రోహిత్ ఆద్వరంలో శుక్రవారం ఇంటింటికి 104 సేవలు అందించారు. వచ్చిన రోగులకు,వ్యాధిగ్రస్తులకువ్యాధులుపట్లఅవగాహనకార్యక్రమం నిర్వహించారు. సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం బీపీ ,షుగర్, ఆస్తమా, థైరాయిడ్, చిన్నపిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందలు అందజేశారు. మండలంలోని 104 సేవలు కార్యక్రమానికి వచ్చే వ్యాధిగ్రస్తులకు ఉచిత నీరు పంపిణీ చేస్తున్నటువంటి మల్లెల రమేష్‌ని అభినందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్ హెచ్ పి వసుంధర ఆరోగ్య కార్యకర్త అశ్వని,కూటమి నాయకులు డీలర్ శివ నారాయణ, పూజారి సుధాకర ,స్కూల్ కమిటీ చైర్మన్ రాజేష్, అర్చకులు శ్రీ పంచరత్న సురేష్ శర్మ , ఆదినారాయణ, మనోహర, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల్లో వైసీపీకి తిరుగులేని మెజార్టీ

- ఉప ఎన్నికల్లో విజయం కోసం అధికార పార్టీ దౌర్జన్యాలు
- అయినా మా ఎంపీటీసీలు బలంగా నిలబడ్డారు
- విశ్వసనీయత చూపిన అందరికీ ధన్యవాదాలు
- సత్యసాయి జిల్లా కలెక్టర్, ఎస్పీ వైఫల్యం వల్లే రామగిరి, గాండ్లపెంట ఎన్నికల వాయిదా
- దాడులు, బెదిరింపులపై కాకుండా అభివృద్ధి, సూపర్ సిక్స్ హామీల అమలుపై శ్రద్ధ పెట్టండి
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తాచాటుతాం
- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 28 మనం న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజార్టీ ఉందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అయినా అధికార పార్టీ నేతలు దాడులు, దౌర్జన్యాలు చేసి ఉప ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూశారని మండిపడ్డారు. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నిక నేపథ్యంలో అనంతపురంలో జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మను శుక్రవారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆమెను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ చంద్రబాబు పరిపాలన సాగుతోందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలం ఉన్నా బెదిరింపులు, అక్రమ కేసులు, ప్రలోభాలకు గురి చేస్తూ కూటమి ప్రభుత్వం అరాచకాలు సృష్టిస్తోందన్నారు. సంఖ్యా బలం లేకున్నా గెలవడానికి అడ్డదారులు తొక్కుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 చోట్ల ఉప ఎన్నికలు జరిగితే అడుగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, అయినా వైసీపీ ఎంపీటీసీలు భయపడలేద న్నారు. 39 స్థానాల్లో ఏకగ్రీవంగా విజయం సాధించారని, సుమారు 11, 12 చోట్ల అధికారాన్ని అడ్డుపెట్టుకుని కూటమి నేతలు గెలిచారన్నారు. అధికార పార్టీ నేతలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా, అధికార దర్పం ప్రదర్శించినా ఎక్కడా వెనక్కి తగ్గకుండా విశ్వసనీయత చూపిన ఎంపీటీసీలు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలి యజేశారు. శ్రీసత్యసాయి జిల్లాలోని రామగిరి, గాం డ్లపెంటలో అక్కడి ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కంది కుంట వెంకటప్రసాద్‌లు ఎన్నికలు జరగకుండా చేయడం దురదృష్టకరమన్నారు. ప్రజాప్రతినిధులు దౌర్జన్యాలపై కాకుండా జిల్లా అభివృద్ధి, సూపర్ సిక్స్ హామీల అమలుపై శ్రద్ధ పెట్టాలని హితవు పలికారు. పరిటాల కుటుంబం ఎప్పుడు అధికారంలో ఉన్నా పోలీసులను అడ్డుపెట్టుకుని గెలవాలని ప్రయత్నిస్తారని అన్నారు. అనంతపురం జిల్లాలో ఇక్కడి కలెక్టర్, ఎస్పీలు



గట్టిగా నిలబడడంతో ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని గుర్తు చేశారు. శ్రీసత్యసాయి జిల్లాలో కలెక్టర్, ఎస్పీలు ఎందుకు ఉదాసీనంగా వ్యవహరించారని ప్రశ్నించారు. పెనుకొండలో రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని స్పష్టం చేశారు.

## గుత్తిలో సజావుగా ఆరవ రోజు పది పరీక్షలు



**గుత్తి రూరల్ మార్చి 28 మనంన్యూస్** : అనంతపురం జిల్లా గుత్తి మండలంలో బుధవారం పదవ తరగతి ఆరవ రోజు జరిగిన బయాలజీ పరీక్షలకు మొత్తం 1607 మందికి గాను 1568 మంది హాజరైనారని, 39 మంది విద్యార్థులు గైర్హాజరైనారని మండల విద్యాధికారి రవి నాయక్ తెలిపారు.మండల విద్యాధికారి రవి నాయక్ మాట్లాడుతూ..బుధవారం జరిగిన పరీక్షలకు ఫ్లైయింగ్ స్క్వాడ్, సిటింగ్స్ కార్డు తనిఖీ చేయడం జరిగిందని,అదేవిధంగా ఏపీ మోడల్ స్కూల్, కోట స్కూల్,బాలికల, వివేకానంద పాఠశాలలో జరుగుతున్నటువంటి పరీక్షలను మండల విద్యాశాఖ అధికారి రవి నాయక్ పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు.శుక్రవారం జరిగిన పరీక్షలలో ఎటువంటి అవాంతరాలు చోటు చేసుకోలేదు పరీక్షలు సజావుగా జరిగినాయని తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేశామన్నారు.

## విశ్వకర్మ యువజన పథకం కింద పనిముట్లు పంపిణీ

– లబ్ధిదారులకు పంపిణీ చేసిన బీజేపీ నాయకులు

**గోరంట్ల, మార్చి 28 మనంన్యూస్** : కేంద్ర ప్రభుత్వం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యువజన పథకం ద్వారా 18 కుల కుల వృత్తి వారికి చేయూతనివ్వడానికి వారు ఆర్థికంగా బలపడడానికి దోవదపడుతున్న పథకం విశ్వకర్మ యోజన ద్వారా చేతి వృత్తుల వారికి భరోసాగా ఆర్థికంగా లబ్ది చేకూరుతుందని మండల బీజేపీ కన్వీనర్ బోయ లక్ష్మీ నారాయణ తెలిపారు, పనిముట్లు మరియు ఆర్థిక చేయూతనివ్వడానికి బ్యాంకు రుణాలు కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు, అందులో భాగంగాశ్రీసత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ నాయకత్వంలో గోరంట్ల మండలంలోని మేదర కులస్తులకు చేతి వృత్తి ద్వారా పనిచేస్తున్న లబ్ధిదారులు మేదర వెంకటలక్ష్మికి కేంద్ర ప్రభుత్వం పనిముట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బిజెపి సీనియర్ నాయకులుమేదర శ్రీనివాసులు, శంకర్ రెడ్డి, బజంత్రీ శంకర, వెంకటాచలం, బాలకృష్ణ,కాచర్లహరీష్,షబ్బీర్, లక్ష్మీనరసు, మరియు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అవగాహన పెంచండి

– విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లఘుచిత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలి – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 28 మనంన్యూస్ :** విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లఘుచిత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లఘుచిత్రాల ద్వారా అవగాహన చేపట్టాలనే సదుద్దేశముతో విద్యుత్ శాఖ, రైతులు, ఆర్డిటి సిబ్బంది సంయుక్తంగా లఘుచిత్రాలను రూ



పొందించగా, వాటిని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారులు, రైతులు, రైతుకూలీలు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా అవగాహన కల్పించేందుకు లఘు చిత్రాలను వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. తద్వారా విద్యుత్ ప్రమాదాలపై అవగాహన లోపం లేకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. లఘుచిత్రాలను రూపొందించిన సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, విజిలెన్స్ సి.ఐ విశ్వనాథ్ చౌదరి, ఈ.ఈ జే.వి. ఆర్.ఏ.ఎమ్. ఈ.ఎస్.హెచ్, డి.ఇలు రామకృష్ణ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు



– జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి

**పుట్టపర్తి మార్చి 28 మనం న్యూస్ :** జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ఆయా పోలీసులు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, పర్సులు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా పోలీసులు క్షుణ్ణంగా చెక్ చేసి పంపుతున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతరులు లేకుండా చూస్తున్నారు. పరీక్ష కేంద్రాల్లో మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరీక్ష ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.



## బోయ అంపన్న, బండి బేబక్కల భౌతికకాయాలకు పూలమాల వేసి ఘన నివాళులు



**రాయదుర్గం మార్చి 28 మనం న్యూస్ :** బోయ అంపన్న భౌతికాయం కు నివాళులర్పించి సంతాపం తెలిపిన వాల్మీకి అధ్యక్షులు బండి.శుక్రవారం నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప,ఆ సేవా సమితి ఉపాధ్యక్షుడు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, సభ్యులు, మిత్రుల తో కలిసి మృతుడు బోయ అంపన్న (60), బండి బేబక్క(63)ల భౌతికకాయాలకు పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. రాయదుర్గం పట్టణం కోటలో మారెమ్మ గుడి ఏరియాకు చెందిన మృతుడు అంపన్న అనారోగ్యం తో బాధపడుతూ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందారు. మృతుడి కుమారుడు తిప్పేస్వామి అందించిన సమాచారం మేరకు రాయదుర్గం పట్టణంలోని మృతుడి స్వగృహం కు చేరుకొని నివాళులు అర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. రాయదుర్గం పట్టణం లక్ష్మీ బజార్ కు చెందిన బండి జయరాములు భార్య బండి బేబక్క ఆకస్మిక మరణం సమాచారం అందుకున్న ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి పరివారపు వెళ్లి తమ సంతాపం వెలిబుచ్చారు. ఆ ఇరువురి మరణం తమకెంతో బాధ కలిగిస్తోందని వారి ఆత్మల కు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి సభ్యులు అజయ్ టైలర్ రఘు, గుండా మేస్త్రి మారెన్న, సిద్ధలింగప్ప, పైతోట ముత్తప్ప, మాజీ కౌన్సిలర్ పై తోట ముద్దుల రామాంజనేయులు, మేస్త్రి తిప్పేస్వామి, లాలప్ప, మిత్రులు గొల్ల గోపాల్, గాజుల భీమరాజులు తదితరులు ఉన్నారు.



## ఆరు మంది పేకాట రాయుళ్ళు అరెస్ట్



**బొమ్మనహాల్ మార్చి 28 మనం న్యూస్** : గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న పేకాట రాయుళ్లను శుక్రవారం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై తన సిబ్బందితో కలిసి విధులలో భాగంగా దాడుల నిర్వహించి 6 మందిని అరెస్టు చేసినట్టు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఎస్ఐతెలిపినవివరాలుఇలామండలంలోనికళ్ళు దేవనహల్లి గ్రామ శివారులోని సపోటా తోట లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఆరు మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.13 వేల 400,పేకాట ముక్కలు 52 ను స్వాధీనపరచుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

## నేడు రాప్తాడు లో 43వ ఆవిర్భావ దినోత్సవం




**రాప్తాడు,మార్చి 28,మనంన్యూస్:** రాప్తాడులో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయములో నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ కొండప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరవుతున్నారన్నారు. రాప్తాడు మండల తెదేపా నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు,స్టోర్ డీలర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు, బిఎల్ఎలు, తెలుగు మహిళ నాయకులు, కార్యకర్తలు, పరిటాల అభిమానులు ఉదయం9గంటలకు మీ గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకొని 10 గంటలకు రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో జరిగే కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు దిగ్విజయం చేయండి

మండల కన్వీనర్ కుమారస్వామి, జెడ్పిటిసి ఉమేష్

**అగళి,మార్చి28 మనంన్యూస్** : మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు నేటి 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దిగ్విజయం చేయాలని జెడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు(శనివారం) ఉదయం 10-00 గంటలకు మడకశిర నియోజకవర్గం శాసన సభ్యులు టీటీడీ బోర్డు మెంబెర్ ఎంఎస్ రాజు, తెలుగు దేశం మండకశిర ఇంచార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అగళి మండకేంద్రంలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరుపనున్నట్లు తెలిపారు,కావున ఉదయం10.00గంటలకుమండలంలోనితెలుగుదేశం సీనియర్ నాయకులు నాయకులు కార్యకర్తలు అభిమానులు డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.





## చిన్న వయస్సులో క్యాన్సర్ వ్యాధితో రాజశేఖర్ మృతి అత్యంత బాధాకరం

– అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకుంటాం – టీడీపీ కార్యకర్త రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాధ్ రెడ్డి



**కొత్త చెరువు మార్చి 28 మనం న్యూస్** : చిన్న వయసులో క్యాన్సర్ వ్యాధితో టీడీపీ కార్యకర్త రాజశేఖర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తచెరువు మండలం మరవకుంటపల్లిలో క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిన రాజశేఖర్ (27)మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హుటా హుటిన శుక్రవారం ఆ గ్రామానికి విచ్చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. శోకసంద్రం లో ఉన్న మృతుని భార్య స్రవంతి ,తల్లి రమణమ్మ సోదరుడు ముత్యాలు ,ఆ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఓదార్చారు. మృతునికి 5 నెల చిన్నారి ఉండడంతో అక్కడున్న ప్రతి ఒక్కరికీ కంట తడి పెట్టించింది. ఇంత చిన్న వయస్సులో క్యాన్సర్ వ్యాధితో రాజశేఖర్ మృతి చెందడం అత్యంత బాధాకరమని ,ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాజశేఖర్ టీడీపీకి ఎనలేని సేవ చేశారని ,ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుడు రాజశేఖర్ భార్య స్రవంతి కి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెంట టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసులు కొత్తచెరువు పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు ,మీర్జాపురం గోపాల్ రెడ్డి మరవ కుంటపల్లి మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి ,సింగల్ విండో మాజీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,నాయుడు , టిడిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. కొత్త చెరువులో టీడీపీ మహిళా కార్యకర్త భాగ్యలక్ష్మి ని పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్తచెరువు మండల కేంద్రంలోని టిడిపి మహిళా కార్యకర్త ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న భాగ్యలక్ష్మినీ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద శాంతి తీసుకుంటున్న భాగ్యలక్ష్మి శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకుని ఆరోగ్యకరంగా జీవితం గడపాలని మాజీ మంత్రి ఆకాంక్షించారు. మాజీ మంత్రి తో పాటు టీడీపీ సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, పట్టణ టిడిపి కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, నాయుడు , మేనమామ లోకేష్ తదితరులు పాల్గొన్నారు



## ముస్లిం సోదరులకుకి రంజాన్ తోఫా అందించిన చంద్రాచెర్ల హరి..



**అనంతపురం, మార్చి 28 మనం న్యూస్ :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతూ.. బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్ర చర్ల హరి రంజాన్ తోఫా అందించారు. ఆకలి విలువ ప్రతి ఒక్కరికి తెలియాలన్న ప్రధాన ఉద్దేశమే రంజాన్ మాసంలో పాటించే రోజా అని ఆయన పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవగా భావించి పేద ముస్లిం కుటుంబాలకు చంద్ర చర్ల హరి స్వగృహంలో రంజాన్ మాసం చివరి శుక్రవారం 100 పేద ముస్లిం కుటుంబాలకు బియ్యం, కంది బేడలు, గోధుమపిండి, ఉప్మా రవ్వ, తెల్ల గడ్డలు, సేమియా ప్యాకెట్, చక్కెర, పామాయిల్ ప్యాకెట్ నెయ్యి ప్యాకెట్ పసుపు పొడి కారంపొడి ధనియా పొడి, ద్రాక్ష గోడంబి ఉప్పు మసాలాపొడి ఎర్రగడ్డలు వంకాయలు, పచ్చిమిరపకాయలు సరుకులతో కూడిన రంజాన్ తోఫా అందించారు. భారతదేశ సర్వమత సమ్మేళనం అని ఉగాది రంజాన్ రెండు పండుగలు ఒకరోజు వ్యవధిలో రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఓబయ్య, ఎల్ఐసి నాగభూషణం, బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, దౌలా, రమణారెడ్డి, శ్రీకాంత్, డైమండ్ మార్ట్ నిర్వాహకులు జావిద్ లకు హరి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాష, రిజ్వాన, రఫీ, శ్రీకాంత్, శశి గంగరాజు నాని తదితరులు పాల్గొన్నారు.



## ఆధునిక పద్ధతుల్లో తూనికలు కొలతలపై శిక్షణ..

మెళకువలు తెలుసుకున్నవారు సమాజానికి ఉపయోగపడాలి – ఐఐఎల్ఎమ్ డైరెక్టర్ ఆర్.కె. కుమార్

**అనంతపురం మార్చి 28 మనం న్యూస్ ప్రతినిధి :**

ఆధునిక పద్ధతుల్లో తూనికలు కొలతల విధానంపై జాతీయ స్థాయిలో రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం జార?ండ్ రాష్ట్రంలోని రాంచీలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ లీగల్ మెట్రాలాజీ శిక్షణా కళాశాలలో జరిగింది. దేశ వ్యాప్తంగా ఎంపిక కాబడిన వినియోగ దారుల సేవా సంఘాలప్రతినిధులుపాల్గొన్నారు. అనంతపురంకు చెందిన భూపాలం సతీష్ కుమార్ శిక్షణలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ లీగల్ మెట్రోలజి డైరెక్టర్ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ తూనికలు కొలతలలో ఆధునిక పద్ధతులను అవగాహన చేసుకున్న వారు వ్యాపారులు, వినియోగదారులకు తెలియజేయాలన్నారు. తూనికలు కొలతల్లో వినియోగదారులు మోసపోకుండా వారిని చైతన్య వంతులను చేయాలన్నారు. అలాగే ఆయా రాష్ట్రాల్లోని తూనికలు, కొలతల శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని వినియోగదారులు నష్టపోకుండా చూడాలన్నారు. దేశంలోని తూనికలు, కొలతల శాఖ అధికారులకు, గుర్తింపు పొందిన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు తూనికలు కొలతల శాఖ ప్రొఫెసర్లు అధునాతనమైన పద్ధతులతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు.. ఈ శిక్షణలో తూనికలు కొలతల చట్టాలపై రోజు రోజుకు అమలవుతున్న నూతన నియమ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్, ఫుడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ డిపార్ట్మెంట్, కన్జ్యూమర్ ఎఫైర్స్ తరఫున కేంద్ర ప్రభుత్వంచేగుర్తింపుపొందినకన్స్యూమర్ కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన 20 రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు ఈ శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు. పాల్గొన్న వారికి ఐ.ఐ.ఎల్.ఎం డైరెక్టర్ ఆర్. కె. కుమార్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

## రేషన్ కార్డు దారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోండి

– పెండింగ్ ఉన్న రేషన్ కార్డుదారులు మాత్రమే ఈకేవైసి చేసుకోవాలి – జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 28 మనంన్యూస్** : పెండింగ్ ఉన్న రేషన్ కార్డుదారులు మాత్రమే ఈకేవైసి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. కమీషనర్, పౌర సరఫరాల శాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారి ఉత్తర్వుల మేరకు అనంతపురం జిల్లాలోని ఎన్ ఎఫ్ ఎస్ ఏ రేషన్ కార్డులు కలిగి ఉన్న లబ్ధిదారులు ఈకేవైసి చేయించుకొనడం వలన లబ్దిదారులకు ప్రభుత్వం నుండి అందించు సబ్సిడీ కేటాయింపులకు సులభతరం అవుతుందన్నారు. ఎన్ఎఫ్ఎస్ఏ రేషన్ కార్డులు కలిగి ఉన్న లబ్ధిదారులు ఈకేవైసి చేయించుకొనడం వలన పారదర్శకతను నిర్ధారించడానికి, నకిలీని నిరోధించడానికి ఉపయోగపడుతుందన్నారు.జిల్లాలో ఎన్ఎఫ్ఎస్ఏ రేషన్ కార్డులు కలిగి ఉన్న లబ్ధిదారులు దాదాపుగా 2,20,688 మంది సభ్యులు ఈకేవైసి చేయించుకోలేదని, ఈకేవైసి చేయించుకొనడానికి చివరి తేదీని 2025 ఏప్రిల్ 30 వరకు పొడిగించడమైనదని తెలిపారు. కావున ఇంత వరకు ఎన్ ఎఫ్ ఎస్ ఎ రేషన్ కార్డునకు ఈకేవైసి నమోదు చేయించుకొనని వారు అందరూ 2025, ఏప్రిల్ 30వ తేదీలోపు ఈకేవైసి చేయించుకోవాలని సూచించారు.రేషన్ కార్డులో ఈకేవైసి నమోదు కాని వారి జాబితా రేషన్ కార్డుదారులు ఉన్నటువంటి ఏరియాకు సంబంధించిన రేషన్ షాప్ డీలర్ వద్ద, గ్రామ రెవిన్యూ అధికారి వద్ద మరియు సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దారు వారి వద్ద లభ్యముగా ఉన్నాయని, కావున వారు మాత్రమే సంబంధిత రేషన్ షాపునకు / గ్రామ రెవిన్యూ అధికారి / గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది వద్దకు వెళ్లి ఈ – పి ఓ ఎస్ మెషిన్ నందు/ వి ఎస్ డబ్ల్యూ ఎస్ మొబైల్ ఏపీపీ నందు తమ వేలిముద్ర వేసి ఈకేవైసి నమోదు చేసుకోవాలన్నారు. కావున, రేషన్ కార్డులోని సభ్యులు ఈ విషయాన్ని గమనించి ఎవరైతే ఈకేవైసి చేసుకోలేదో వారు మాత్రమే తమ సమీపంలోని ఏ చౌక ధరల దుకాణం వద్దకైనా వెళ్ళి ఈకేవైసి నమోదు చేసుకోవలసినదిగా సూచించారు.